# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 07-03-2024 | సంపుటి: 16 సంచిక: 351 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మకు

## పోస్ట్‌కోవిడ్



రాజస్థాన్,మార్చి6: కోవిడ్ వార్త మరోసారి భయాందోళన కలిగిస్తోంది. కరోనా తగ్గుమొఖం పట్టింది అనుకుంటున్న సమయంలోనే తాజాగా మరో న్యూస్ కలకలం రేపింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ తాజాగా

మిగతా 2లో..

### అమేథీ నుంచే

## రాహుల్ పోటీ

**మరోమారు స్మృతి ఇరానీతో ఢీ**

**ప్రదీప్ సింఘాల్ స్పష్టీకరణ**



లక్నో,మార్చి6: లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో.. రాజకీయ పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఫైనల్ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే బీజేపీ 195 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను

మిగతా 2లో..


Government of India

మోడీ సర్కార్‌కి గ్యారెంటీ

అంటే సులభతర జీవనానికి గ్యారంటీ

హమారా సంకల్ప్ వికసిత భారత్

ఉజ్వల యోజనతో 10 కోట్ల వంట గదులకు పొగ నుంచి విముక్తి



మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి


### నదీగర్భ మెట్రోకు ప్రధాని మోడీ

## ప్రారంభం

**మమతతో కలిసి జెండాఊపిన మోడీ**

**మెట్రోలో ప్రయాణిస్తూ ప్రజలకు అభివాదం**



కోల్‌కతా,మార్చి6: దేశంలో తొలి అండర్ రివర్ మెట్రో రైలును ప్రధాని మోదీ బుధవారం కోల్ కతాలో ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ కింద హుగ్లీ నది దిగువన రైలు మార్గాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.120 కోట్ల ఖర్చు చేశారు. కోల్ కతా ఈస్ట్ వెస్ట్ మధ్య 16.6 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని నిర్మించారు. 10.8 కిలోమీటర్లు భూగర్భం లో ఉంది. హావ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఉన్న లైన్‌లో

మిగతా 12లో..

### తొలిదశలో స్థలం ఉన్నవారికే ఆర్థికసాయం

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.3వేల కోట్లు విడుదల**

**కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు**

**భద్రాచలంలో 11న సిఎం చేతులమీదుగా ఇళ్ల పథకం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,మార్చి6: ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 12లో..



### మా ప్రభుత్వం జోలికి వస్తే

# అంతుచూస్తా

**వారు పదేళ్లు పాలిస్తే మాపై అప్పుడే విమర్శలా**



**పాలమూరు బిడ్డ సిఎం కావడం తట్టుకోలేకపోతున్నారు**

**రాష్ట్రం కోసం మోడీతో అయినా..కెడితో అయిన కొట్లాడుతా**

**మర్యాద ఇవ్వడంలో మన సంస్కృతిని నిలబెట్టా**

**కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం**

**కెసిఆర్‌ను గెలిపిస్తే ఏం చేయలేకపోయాడు**

**కాలు ఇరిగిందని చెప్పి ..విమర్శలు చేస్తున్నాడు**

**బిఆర్ఎస్ ప్రభుత్వ చిక్కుముళ్లు విప్పుతున్నాం**

**30వేల ఉద్యోగాల భర్తీతో యువతకు భరోసా కల్పించాం**

**పాలమూరు వేదికగా ఎన్నికల శంఖం పూరించిన సిఎం రేవంత్**

మహబూబ్‌నగర్,మార్చి6: ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తమ ప్రభుత్వం జోలికొస్తే అంతు చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన 'పాలమూరు ప్రజాదీవెన' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పదవులు కాదు కార్యకర్తలే శాశ్వతమని ఎప్పుడూ నేతలకు చెబుతూ ఉంటా. సామాన్య కార్యకర్త నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించా. ప్రధాని మోదీకి వినతిపత్రం ఇస్తే కొందరు విమర్శిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని అడగాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా నాపై ఉంది. ఘర్షణ వైఖరి ప్రభుత్వాల మధ్య ఉండొద్దనే వినతిపత్రం ఇచ్చాం. అడిగిన పనులు చేయకపోతే చాకిరేవు పెడతాం. తెలంగాణ అభివృద్ధికి మోదీ సహకరించకపోతే అన్ని రాష్ట్రాలు తిరిగి మరీ కేంద్రంపై పోరాటం చేస్తా. కేటీఆర్, హరీశ్‌రావును చూస్తే.. భారాస 'బిల్లా రంగా సమితి' అనిపిస్తుంది. పాలమూరు ప్రజలు ఇచ్చిన అండతో దేశంలోని మోదీ, రాష్ట్రంలోని కేడీతోనైనా కొట్లాడతా. పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. వంశీచందర్‌రెడ్డిని ఎంపీగా, జీవన్‌రెడ్డిని పాలమూరు శాసనమండలి అభ్యర్థిగా గెలిపించండి.

మిగతా 2లో..

### నిరుద్యోగులకు


# శుభవార్త

**జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్**

**గ్రూప్ పరీక్షల షెడ్యూల్ విడుదల**

**ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష**

**నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు**



హైదరాబాద్,మార్చి6: తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త వచ్చింది. నియామక పరీక్షల తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష తేదీలను బుధవారం నాడు టీఎస్ పీఎస్సీ ప్రకటిచింది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నారు.

మిగతా 2లో..

### ప్రతి నియోజకవర్గంలో

## ఒక క్లస్టర్

**విడతల వారీగా క్లస్టర్ల పరిధిలో వీడియో కాన్ఫెరెన్**

**ఎంత కష్టం వచ్చినా రైతులకు అండగా ప్రభుత్వం**

**ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయి**

**కలిసికట్టుగా కరువును ఎదుర్కొందాం**

**రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**

**రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం**



హైదరాబాద్,మార్చి6: తెలంగాణలో కొత్త కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం మాట్లాడారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికల్లో ఏర్పాట్లు చేశారు. రైతు నేస్తం ప్రారంభ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. రైతు నేస్తం ద్వారా డిజిటల్ సేవలు అందిస్తారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గంలో ఒక క్లస్టర్ ను ఎంపిక చేశారు. విడతల వారీగా 2, 601 క్లస్టర్ల పరిధిలోని రైతు వేదికలకు వీడియో కాన్ఫెరెన్ సౌకర్యం కల్పిస్తారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ. 100 కోట్ల వరకు ఖర్చు చేయనుంది. కరువు వచ్చినా.. ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయన్నారు. కలిసికట్టుగా కరువును ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. ఏడాదిగా సరైన వర్షపాతం లేకపోవటంతో రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని

మిగతా స్టేట్ రౌండప్ లో

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించే ఛాన్స్**

**గెలుపు గుర్రాలు లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక**

న్యూఢిల్లీ,మార్చి6: కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారంఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసీసీలో జరిగే స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి సీఎం హాజరు కానున్నారు. తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తును ఏఐసీసీ పూర్తి చేయనుంది. ఒకటి రెండు రోజుల్లో మెజారిటీ లోక్‌సభ స్థానాలను ఏఐసీసీ ప్రకటించనుంది. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ముగిసిన విషయం

మిగతా 2లో..




### నేడు మేడిగడ్డ సందర్శనకు

## ఎన్డీఎస్ఏ కమిటీ

**కమిటీ నివేదిక ఇచ్చాకే మరమ్మత్తులపై చర్యలు**

**త్వరగా ప్రాజెక్ట్ అందుబాటులోకి రావాలి**

**మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్,మార్చి6: మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులకు సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అయితే ఎన్డీఎస్ఏ కమిటీ రిపోర్ట్ వచ్చేవరకు ఎలాంటి రిపేర్లు చేయబోమన్నారు. వారు ఇచ్చే నివేదిక ఆధారంగానే మరమ్మత్తులు చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకే ఎన్డీఎస్ఏ కమిటీ పర్యటిస్తుందని తెలిపారు. గురువార్ ఉదయం మెడిగడ్డ, అనంతరం అన్నారం, రాత్రి రామగుండం ,మార్చి8న సుంధిల్ల బ్యారేజ్‌లను కమిటీ సందర్శిస్తుందని అన్నారు. కమిటీకి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

మిగతా 12లో..

## బిఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

**బిఎస్పీతో బిఆర్ఎస్ మైత్రిపై ఆగ్రహం**

**సిఎం రేవంత్‌తో మాజీ ఎమ్మెల్యే కోనప్ప భేటీ**

హైదరాబాద్,మార్చి6: తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు బీఆర్ఎస్‌ను వీడగా.. ఇప్పుడు మరో కీలక నేత పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. సిర్పూరు మాజీ ఎమ్మెల్యే

మిగతా 12లో..

### ఆళ్లగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగివున్న లారీని ఢీకొన్న కారు**

**ప్రమాదంలో నవదంపతులతో పాటు తల్లిదండ్రులు మృతి**

**మొత్తం ఐదురుగు మృతి చెందినట్లు పోలీసుల వెల్లడి**

**మృతులంతా హైదరాబాద్ అల్వాల్ వాసులుగా గుర్తింపు**

నంద్యాల/హైదరాబాద్,మార్చి6: ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు

మిగతా 12లో..

### ఎల్ఆర్ఎస్‌పై బిఆర్ఎస్

# ఆందోళన

**కాంగ్రెస్ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**



హైదరాబాద్,మార్చి6: ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష బిఆర్ఎస్ ఆందోళనకు దిగింది. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి.. నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు..ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలతో హోరెత్తించారు. నాడు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు. ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆందోళన బాట పట్టింది. ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నిరసనలు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ ధర్నాకు దిగింది. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే వివేకనంద గౌడ్ , సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్,

మిగతా 12లో..

# సంపాదకీయం

## కుటుంబపెద్ద బాధ్యత ఇలాగే ఉంటుందా ?

భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలను ప్రయోగిస్తారో ఊహించలేం. ఆయన ఎక్కడి రోటిపాట అక్కడ పాడుతున్నారు. ఇప్పుడు కొత్త నినాదం ఎత్తుకున్నారు. ప్రజలంతా నా కుటుంబం అంటున్నారు. మంచిదే..మరి ప్రజల బాధలు వినాల్సిన పాలకుడిగా మోడీ ఆ పనిచేయడం లేదు. కేవలం తాను చేసిన గొప్పలను గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో రెండ్రోజుల పర్యటనలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారు. కాళేశ్వరంపై కేంద్రం చర్యలు తీసుకోదు. తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించి బిఆర్ఎస్‌కు ప్రాణం పోసే ప్రయత్నం చేశారు. గతంలో కాళేశ్వరం బిఆర్ఎస్‌కు ఎటిఎం అన్న మోడీ ఏనాడూ అవినీతిపై చర్యలు తీసుకోలేదు. కేవలం 370 ఆర్టికల్, అయోధ్యను చూపి సమస్యలు పరిష్కరించానని, ఇది మోడీ గ్యారెంటీ అంటూ ఊదరగొట్టారు. ఈ రెండు కూడా ప్రజలకు కూడు పెట్టేవి కావు. మోడీ చేస్తున్న రాజకీయ విన్యాసాలు ఎక్కువ కాలం పనిచేయవని గుర్తించాలి. ప్రజలు ప్రధానంగా ధరలతో సతమతం అవుతు న్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయి. జివిస్టీతో సామాన్యుల నడ్డి విరుగు తోంది. ప్రధానిగా ప్రజల్లో ఈ సమస్యలను ఏనాడు చర్చించడం లేదు. కుటుంబం అంటున్న మోడీ ఇవన్నీ చర్చించాలి. నిత్యం భజన చేస్తున్న వందిమాగధులు ఈ సమస్యలను అధినేత దృష్టికి తీసుకుని వెళ్లడం లేదు. అప్రజాస్వామిక చర్యలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నిక తీరును సుప్రీం తప్పుపట్టింది. దీనికి సమాధానం లేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో బిహార్, జార్ఖండ్‌లో ఈడీ స్వైరవిహారం చేస్తున్నాయి. జెఎంఎం కనుక ఎన్డీఏలో ఉ ండి ఉంటే ఇప్పుడు ఈడీ దాడులనుంచి సోరేన్‌కు బాధలు ఉండేవి కావు. అందుకే ఇవన్నీ పక్కన పెట్టి తను ఓ అవతార పురుషుడినని చెప్పుకోవడం.. చెప్పించుకోవడం ద్వారా మరోమారు ఎన్నిక కావాలని మోడీ చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే విపక్షాల్లో అనైక్యత లేదు. వారిలో నిబద్దత లేదు. స్వార్థ రాజకీయాల్లో అవి కొట్టు మిట్టాడుతున్నాయి. ప్రజల సమస్యలను బలంగా వినిపించే గళం లేకుండా పోయింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు సర్వశక్తులు ఒడ్డుతున్నా లాభం లేదని తెలుస్తోంది. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే తమ మనుగడ ఏమవుతుందో అని కొన్ని రాజకీయ పార్టీలు భయపడడం, మరి కొన్ని రాజకీయ పార్టీలు ఈ భయంతోనే మోదీ అండదండలకు ప్రయత్నించడం జరుగుతోంది. ఎపిలో జగన్, టిడిపి కూటమి ఇదే కోరుకుంటోంది. మోడీ ప్రాపకం ఉంటే చాలని మోకరిల్లే పరిస్థితికి వచ్చాయి. నిజంగానే మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే అసలు ప్రతిపక్షమే ఉండకపోవచ్చు. కాని ఈ భయం ప్రజల్లో ఏర్పడడం లేదు. కాంగ్రెస్ తదితర పక్షాల తీరు కారణంగానే మోడీ బలోపేతం అవుతున్నారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సాధించలేకపోతోందని వివేచన చేయడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చుకోవడం మాత్రమే కాదు, ఈ ప్రత్యామ్నాయాన్ని నీరుకార్చేందుకు చేసే ప్రయత్నాలను వమ్ము చేసే నాయకత్వం కూడా దేశానికి అవసరం. ఈ లోటు స్పష్టంగా కనపడుతోంది. కేవలం రాహుల్‌ను ముందు పెట్టడం ద్వారా ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగడంలో కాంగ్రెస్ తదితర పక్షాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. వారికి ఏది సమస్యనేది తెలియడం లేదు. ఈ క్రమంలోనే రెండ్రోజుల తెలంగాణ పర్యటనలో మోడీ కేవలం తన వాక్చాతుర్యంతో స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన సమాచారంతో మాట్లాడారని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కొత్త ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ చేసిన ఆరోపణలో రాజకీయం తప్ప నిజాలు లేవనే చెప్పాలి. రాష్ట్రంలో డబ్బు దోచుకొనే పనిలో ఆ పార్టీ బిజీ అయ్యిందని విమర్శించడం ద్వారా తనస్థాయిని ప్రధాని మోడీ తక్కువ చేసుకున్నారు. ఎందుకంటే రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్‌ను ఏమీ చేయలేని అసమర్థ ప్రధానిగా మోడీ పేరు సంపాదించుకున్నారు. ఇది తెలంగాణ పల్లెల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలే చెబుతారు. బిఆర్ఎస్‌తో మోడీ కుమ్మక్కయ్యారని చెబుతారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలపై మోదీ పాలనలో సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్‌స్ట్రైక్స్ ఉంటాయని హెచ్చరించడం ద్వారా బెదిరింపు రాజకీయాలకు పాల్పడ్డారనే చెప్పాలి. తెలంగాణతో పాటు దేశంలోని ప్రజలంతా మూడోసారి బీజేపీకి పట్టం కట్టాలని, 400 ఎంపీ సీట్లు గెలిపించాలని కోరారు. అలా చేయాలంటే ప్రజలు ఏం కోరుకుంటున్నారో మోడీ గుర్తించాలి. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలపై మోదీ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అవినీతిని బట్టబయలు చేస్తుండటం తో ఆ పార్టీ తనపై విమర్శలు చేస్తున్నదని వెల్లడించారు. అవినీతి విషయంలో ఎన్ని చర్యలు తసీఉకున్నా ఎవరికీ అభ్యంతరం లేదు. అంత ఖచ్చితంగా ఉండివుంటే కెసిఆర్, జగన్‌ల అవినీతిపై ఎందుకు ఉపేక్షిస్తు న్నారో బహిరంగ ప్రకటన చేయాలి. తనకు కుటుంబం లేదంటూనే ఇండియా కూటమి తనపై అనైతిక యుద్ధానికి దిగుతున్నదని చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తి మోదీ కుటుంబ సభ్యుడేనని, తనను ప్రజలంతా తమ కుటుంబసభ్యునిగా భావిస్తున్నారని అన్నారు. ప్రజలపై అంతగా ప్రేమ ఉంటే వారి సమస్యలు వినాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకోవాలి. పరిష్కారం చూపాలి. వారసత్వ రాజకీయ పార్టీలకు మోదీ భయం పట్టుకున్నదని పదేపదే చెప్పి ప్రజలను నమ్మించ లేరు. దేశాన్ని మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతానని, ఇది తన గ్యారెంటీ అని వెల్లడించారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా అవుతుందని అన్నారు. నిజంగా ఇంతగా అభివృద్ధి చెందితే ప్రజలు ఎందుకు అథఃపాతాళంలోకి తొక్కబడుతున్నారో మోడీ చెప్పాలి. ఎందుకు బతికి బట్టలేక పోతున్నారో చెప్పాలి. ఎందుకు తిండికి కూడా కష్టపడుతున్నారో చెప్పాలి. పెరుగుతున్న ధరలను ఎలా కంట్రోల్ చేస్తారో చెప్పాలి. పెరుగుతున్న ఔషధ ధరలను ఎవరు నియంత్రిస్తారో చెప్పాలి. ఇవన్నీ చెప్పి, ప్రధానిగా చర్యలు తీసుకుని ఉంటే మోడీ తప్పకుండా ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యుడు అవుతారు.

## అమేథీ నుంచే రాహుల్ పోటీ

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేయగా.. ఇండియా కూటమి ఇంకా సీట్ల సర్దుబాటు విషయంపై చర్చలు జరుపుతోంది. అయితే.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈసారి ఏ స్థానం నుంచి పోటీ చేస్తారన్నది గత కొన్ని రోజుల నుంచి హాట్ టాపిక్‌గా మారింది. తన కంచుకోట అయిన అమేఠీ నుంచే పోటీ చేస్తారా? లేక గత ఎన్నికల్లో పరాభావం ఎదురైన తరుణంలో మరో స్థానం నుంచి బరిలోకి దిగుతారా? అనే సస్పెన్స్ నెలకొంది. అయితే రాహుల్ అమేథీ నుంచి పోటీ చేస్తారని రాష్ట్ర కాంగ్రెస్ స్పష్టం చేసింది. దీంతో ఈ సస్పెన్స్‌కు తెరపడింది. రాహుల్ గాంధీ ఈ ఎన్నికల్లోనూ అమేఠీ నుంచే బరిలోకి దిగనున్నారని స్పష్టత వచ్చింది. ఈ విషయాన్ని ఆ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రదీప్ సింఘాల్ తెలిపారు. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని వెల్లడించారు. తన ఢిల్లీ పర్యటనను ముగించుకొని వచ్చిన తర్వాత ప్రదీప్ ఈ విషయాన్ని వెల్లడించడం గమనార్హం. అయితే.. దీనిపై పార్టీ హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. ఒకవేళ ప్రదీప్ చెప్పినట్లు రాహుల్ ఈసారి అమేఠీ నుంచి బరిలోకి దిగితే.. మరోసారి బలమైన పోటీ జరిగే అవకాశం ఉ ంది. ఎందుకంటే.. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ కూడా అమేఠీ నుంచే పోటీ చేస్తున్నారు. ఇటీవల బీజేపీ



ప్రకటించిన తొలి జాబితాలో ఆమె స్థానం సంపాదించుకున్నారు. కాగా.. అమేఠీ స్థానం కాంగ్రెస్‌కు కంచుకోట. 1967లో ఆ స్థానం ఏర్పడినప్పటి నుంచి 2019 దాకా.. కాంగ్రెస్ అభ్యర్థులే అక్కడ విజయం సాధిస్తూ వచ్చారు. సంజయ్ గాంధీ రెండుసార్లు, రాజీవ్ గాంధీ మూడుసార్లు, సోనియా గాంధీ ఒకసారి ఈ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఇక రాహుల్ గాంధీ 2002 నుంచి 2019 వరకు అమేఠీ నుంచి పోటీ చేసి గెలిచారు. కానీ.. 2019 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. అయితే.. 2014 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ ఓటమిపాలయ్యారు. ఇప్పుడు 2024లో రాహుల్ ఇక్కడి నుంచి బరిలోకి దిగితే.. పోటీ రసవత్తరంగా ఉండబోతుంది.

# మా ప్రభుత్వం జోలికి వస్తే అంతుచూస్తా

మొదటిపేజీ తరువాయి..

కృష్ణా జలాలు రాయలసీమకు తరలించుకు పోతుంటే కేసీఆర్ ఏం చేశారు? త్వరలోనే పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఈనెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించబోతున్నాం. తొలి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తాం. 11 వేలకు పైగా ఖాళీలతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. కేసీఆర్ వేసిన చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతూ నిరుద్యోగులకు న్యాయం చేస్తున్నాం. 3 నెలలుగా విశ్రాంతి లేకుండా సచివాలయానికి వెళ్తూ ప్రజా సమస్యలపై చర్చిస్తున్నాం అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా, మోదీ ప్రధానిగా పదేళ్లు ఉండొచ్చు.. కానీ, మన సంస్కృతిని నిలబెట్టానని స్పష్టం చేశారు. దీనిని కూడా కొందరు రాజకీయ పబ్బం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. నిధులు ఇవ్వకపోతే బీజేపీని చాకిరేవు పెట్టి ఉతికి ఆరేస్తా. కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం జరుగుతుంది. మోదీతో అయినా కేడీతో అయినా కొట్లాడుతాను. ప్రధాని హోదాలో పాలమూరుకు మోదీ ఏం ఇచ్చాడు?' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ



అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. '2009లో మనం కేసీఆర్‌ను గెలిపించి లోక్‌సభకు పంపాం. కెసిఆర్ పాలనలో పాలమూరుకు ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? పాలమూరును దేశంలో ఆదర్శ జిల్లాగా అభివృద్ధి చేస్తా. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండి. పాలమూరు పిల్లగాడు సీఎం అయ్యాడని కేసీఆర్‌లో అక్కసు ఉంది. ఇంట్లో పడితే కేసీఆర్ రెస్ట్ తీసుకోకుండా.. కాంగ్రెస్ పార్టీని తిడుతున్నాడు. కేసీఆర్ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతున్నాం. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని పడగొడతానంటావా? పాలమూరు బిడ్డలు చదువుకోలేదా? పాలమూరు బిడ్డలు అగ్గి కణికలై పోరాడుతారు' అంటూ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెగా డీఎస్సీతో టీచర్ల నియామకానికి తెరలేపామన్నారు. అలాగే ప్రతి నెలా ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు వేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. కాంగ్రెస్ పాలనపై రాష్ట్రమంతా చర్చ జరుగుతోంది. కార్యకర్తలే మనకు ముఖ్యం. కార్యకర్తల వల్లే మనం అధికారంలో ఉన్నాం. కాంగ్రెస్ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉ న్నారు. 2006లో ప్రజల అండతో జడ్పీటిసి అయ్యాను 2009, 2014లో కొడంగల్ ఎమ్మెల్యే అయ్యాను 2018లో మల్కాజిగిరిలో లోక్‌సభ సభ్యుడిని అయ్యాను. నాటి కష్టంతోనే నేను పీసీసీ చీఫ్ అయ్యానని అన్నారు. పాలమూరు బిడ్డలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావేంటే రాష్ట్రంలో మరో 20 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో మాట్లాడిన ఆయన.. తెలంగాణలో ప్రజా పాలన ఉ ందన్నారు. ఏ ఊరుకెళ్లినా ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. అప్పులకు మిత్తికట్టుకుంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళు న్నామని తెలిపారు. అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. దేశంఈ స్థితిలో ఉండటానికి కారణం సోనియాగాంధీనే అన్నారు. కేసీఆర్ కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పొత్తు పెట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 నెల్లో 30 వేల ఉ ద్యోగాలు భర్తీ చేశామన్నారు. ఉ ద్దండపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పారు.కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు . ఓట్లడిగే హక్కు బీఆర్ఎస్ నాయకులు కోల్పోయారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 20 శాతం కూడా పూర్తి కాలేదన్నారు. కేసీఆర్ పాలనలో అవినీతి ఆకాశానికి, ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలో ఉ ద్యోగాలు, చదువులు గాలికిపోయాయని విమర్శించారు. కృష్ణాజలాలపై రాష్ట్రానికి హక్కులు ఇవ్వకుండా కేంద్రం తగవులు పెడుతోందన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ఇవ్వని బీజేపీకి ఓట్లడిగే నైతిక హక్కు లేదన్నారు.

ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల ప్రభుత్వం వస్తే ఆరు నెలలు కూడా ఉ ండనీయరట. ఇదెక్కడి న్యాయం? ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొడతామనడం.. దేశానికి మంచిదా? విజ్ఞులు, మేధావులు ఆలోచన చేయాలని సిఎం అన్నారు. దుర్మార్గమైన రాజకీయాలకు పాతరేయాలి. పాలమూరు పేద బిడ్డ ఈ రాష్ట్రాన్ని పాలించకూడదా? ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదు.. మా జోలికొస్తే అంతు చూస్తాం. నల్లమల నుంచి తొక్కుకుంటూ వచ్చి కేసీఆర్‌ను రోడ్డుకు ఈడ్చా. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలి.. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి' అని సీఎం అన్నారు. ఇకపోతే రాష్ట్ర ప్రయోజనాల కోసం మోదీతో అయినా.. కేడీతో అయినా కొట్లాడుతానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధిపై మాత్రమే ప్రధానితో మాట్లాడానని అన్నారు. సీఎంగా నా బాధ్యత నిర్వర్తించాను. మర్యాద ఇవ్వడంలో

## ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మకు పోస్ట్‌కోవిడ్

మొదటిపేజీ తరువాయి..

కోవిడ్ బారిన పడ్డారు. ఆయనకు కోవిడ్ పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు. ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మకి ఇటీవల ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. అయితే ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షల్లో కోవిడ్ పాజిటివ్‌గా తేలిందని 'ఎక్స్' వేదికగా ఆయన వెల్లడించారు. వైద్యుల సలహా మేరకు ప్రస్తుతం తాను ఐసోలేషన్‌లో ఉన్నానని, రోజువారీ కార్యక్రమాల్లో వర్చువల్‌గా పాల్గొంటున్నట్లు భజన్‌లాల్ శర్మ తెలిపారు.

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

తెలిసిందే. మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ కూడా ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపిక బాధ్యత రేవంత్‌కు అధిష్ఠానం అప్పజెప్పింది. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులను రేవంత్ హై కమాండ్‌కు వివరించనున్నారు. గెలుపు గుర్రాలకే సీట్లు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తొలి జాబితాలో సీటు దక్కించుకునేందుకు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో ఏకాభిప్రాయం ఉన్న సీట్లను ఏఐసీసీ నేడు ప్రకటించనుంది. తెలంగాణలో 17కి 17 సీట్లు గెలుస్తామని ధంకా బజాయిస్తున్న కాంగ్రెస్, గెలుపు గుర్రాలను రంగంలోకి దించే కసరత్తును చివరిదశను తీసుకొచ్చింది. చాలా సెగ్మెంట్లలో ఇప్పటికే అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ అయ్యారు. నేడు ఢిల్లీలో కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీ అవుతోంది. తొలిజాబితాలో తెలంగాణ సీట్లను కాంగ్రెస్ ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణపై కాంగ్రెస్ ఫోకస్ చేస్తోంది. మహబూబ్‌నగర్ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి పేరును ఇప్పటికే సిఎం రేవంత్ ప్రకటించారు. మిగతా సీట్లపై మాత్రం హైకమాండ్ ప్రకటన చేస్తుందని చెబుతున్నారు. ఒకవైపు తెలంగాణ నుంచి బరిలోకి దిగాల్సిందిగా రాహుల్‌గాంధీని కాంగ్రెస్ నేతలు కోరారు. కేరళలోని వాయనాడ్‌లో సిపిఐ ఈసారి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దించడంతో, తెలంగాణ నుంచి ఆయన్ను బరిలోకి దించడానికి కాంగ్రెస్ నేతలు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో 17 సీట్ల టార్గెట్‌ను చేరుకోవాలంటే పార్టీకి మరింత జోష్ కావాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇందుకోసమే రాహుల్‌గాంధీని పోటీకి దించేలా లాబీయింగ్ చేస్తున్నారు. ఇప్పటికే ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డిని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. షెడ్యూల్ కంటే ముందే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే పార్లమెంట్ పరిధిలో పాలమూరు న్యాయ యాత్ర పేరుతో వంశీచంద్ రెడ్డి పర్యటన పూర్తి చేసుకున్నారు. ఈ యాత్ర ముగింపు సభకు ప్రజా దీవెన సభగా నామకరణం చేశారు. పాలమూరు ప్రజా దీవెన సభా వేదికగా జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి పలు వరాలు ప్రకటిస్తారని సమాచారం. విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ పలు విద్యాసంస్థల ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన చేసే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఉపఎన్నిక అభ్యర్థిని కూడా ప్రకటిస్తారని చెబుతున్నారు. ఇకపోతే నాగర్ కర్నూలు నుంచి తన పోటీ ఖాయమని మరో కాంగ్రెస్ నేత మల్లు రవి ప్రకటించారు. తనకు కాంగ్రెస్ అధిష్టానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. ఈ విషయం కూడా నేటి జాబితా ప్రకటనతో తేలిపోనుంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia.
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
NW/148/WIII/Tender Notice/ 2023-24 Date: 05.03.2024
PUB/0227
టెండరు వివరాలు ఇప్పటికే www.ireps.gov.inలో అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.: 01 టెండర్ నం. : T-202324-3-095 - అథారిటీ: Sr. DEN / Co - Ord పని యొక్క వివరణ: MMR-MUE విభాగం - Sr. DEN/West/NED's అధికార పరిధిలో 130 Kmph సెన్ మరియు సైడ్ స్లోప్‌లకు మరమ్మతులు. టెండర్ విలువ (రూ.): 6606106.00 ధరావత్తు సొమ్ము (రూ.): : 132100.00 పూర్తిచేయు కాలం : 12 నెలలు టెండర్ ఫారమ్ ధర : 0/-

క్ర.సం.: 02 టెండర్ నం. : T-202324-1-096 - అథారిటీ: Sr. DEN / Co - Ord పని యొక్క వివరణ: నాందేడ్ (NED), పూర్ణ (PAU) మరియు జల్నా (J) స్టేషన్‌లలో నీటి ఏర్పాట్ల మెరుగుదల టెండర్ విలువ (రూ.): 13233084.77 ధరావత్తు సొమ్ము (రూ.): : 216200.00 పూర్తిచేయు కాలం : 9 నెలలు టెండర్ ఫారమ్ ధర : 0/-

క్ర.సం.: 03 టెండర్ నం. : T-202324-1-097 - అథారిటీ: Sr. DEN / Co - Ord పని యొక్క వివరణ: నాందేడ్ మరియు DOCలో ఇంజినీరింగ్ సూపర్‌వైజర్‌ల కోసం 04 కొత్త రకం - IV క్వార్టర్‌ని అందించడం. టెండర్ విలువ (రూ.): 15323509.64 ధరావత్తు సొమ్ము (రూ.): : 226600.00 పూర్తిచేయు కాలం : 12 నెలలు టెండర్ ఫారమ్ ధర : 0/-

క్ర.సం.: 04 టెండర్ నం. : T-202324-1-098 - అథారిటీ: Sr. DEN / Co - Ord పని యొక్క వివరణ: డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ (DOC) నాందేడ్‌లో ఒక సంవత్సరం పాటు రైల్వే OH ట్యాంకుల్లోకి పంపింగ్ చేయడంతో సహా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా రోడ్డు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా మరియు రవాణా. టెండర్ విలువ (రూ.): 8914865.42 ధరావత్తు సొమ్ము (రూ.): : 178300.00 పూర్తిచేయు కాలం : 12 నెలలు టెండర్ ఫారమ్ ధర : 0/-

క్ర.సం.: 05 టెండర్ నం. : T-202324-1-099 అథారిటీ: Sr. DEN / Co - Ord పని యొక్క వివరణ: నాందేడ్ డివిజన్: MMR - MUE విభాగం: 50 mm గేజ్ గట్టి మరియు మన్నికైన యంత్రం పిండిచేసిన రాయి బ్యాలస్ట్ సరఫరా మరియు స్టాకింగ్ JALNA(J) బ్యాలస్ట్ డిపో మరియు దానిని హాప్పర్/ట్రాఫిక్ బ్యాలస్ట్ వ్యాగన్‌లోకి యాంత్రిక పద్ధతిలో ADEN/ జల్నా యొక్క అధికార పరిధి ప్రకారం పూర్తి చేసే కాలం 21 (ఇరవై ఒకటి) నెలలు ((03)మూడు నెలల సమీకరణ వ్యవధితో సహా) లోడ్ చేస్తుంది. టెండర్ విలువ (రూ.): 62950334.10 ధరావత్తు సొమ్ము (రూ.): : 464800.00 పూర్తిచేయు కాలం : 21 నెలలు టెండర్ ఫారమ్ ధర : 0/-

క్ర.సం.: 06 టెండర్ నం. : T-202324-1-100 అథారిటీ: Sr. DEN / Co - Ord పని యొక్క వివరణ: నాందేడ్ డివిజన్: మన్మాడ్-ముద్ఖేడ్ విభాగం: 50 mm గేజ్ గట్టి మరియు మన్నికైన యంత్రం పిండిచేసిన రాయి బ్యాలస్ట్ సరఫరా మరియు స్టాకింగ్ POTUL(POZ) బ్యాలస్ట్ డిపో మరియు దానిని హాప్పర్/ట్రాఫిక్ బ్యాలస్ట్ వ్యాగన్‌లోకి యాంత్రిక పద్ధతిలో ADEN/ AWB's యొక్క అధికార పరిధి ప్రకారం పూర్తి చేసే కాలం 27 (ఇరవై ఏడు) నెలలు ((03)మూడు నెలల సమీకరణ వ్యవధితో సహా) టెండర్ విలువ (రూ.): 89673172.87 ధరావత్తు సొమ్ము (రూ.): : 598400.00 పూర్తిచేయు కాలం : 27 నెలలు టెండర్ ఫారమ్ ధర : 0/-

క్ర.సం.:.: 1 టెండర్ నెం.: T-202324-3-095 ఇదే విధమైన పని (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చుతో): జోనల్ పనులు మినహా ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని.

క్ర.సం.: 2,3,4 టెండర్ నం.: T-202324-1-096, T-202324-1-097, T-202324-1- 098 ఇదే విధమైన పని (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు కోసం): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహా).

క్ర.సం.: 5,6 టెండర్ నెం.: T-202324-3-099,T-202324-3-100 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు కోసం): జోనల్ నిర్వహణ పని మినహా ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని, వీటిని కలిగి ఉంటుంది ( i) మెషిన్ క్రష్డ్ గ్రేడెడ్ స్టోన్ కంకర లేదా రైల్వే ట్రాక్ బ్యాలస్ట్ సరఫరా లేదా (ii) ఫ్లెక్సిబుల్ లేదా దృఢమైన పేవ్‌మెంట్‌తో రోడ్డు నిర్మాణం లేదా గ్రాన్యులర్ సబ్-బేస్ (GSB) లేదా (iii) కాంక్రీట్‌లో పునాది మరియు సబ్‌స్ట్రక్చర్ లేదా ప్రధాన వంతెనల సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం.

పై టెండర్ 28/03/2024 15:00 గంటలకు మూసివేయబడుతుంది
A0285 Sr.DEN/Co-ord/Nanded
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

# నిరుద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలను నిర్వహిస్తామని ప్రకటించారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ జూన్ 9న నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్



21 న ప్రారంభం కానున్నాయి.తెలంగాణ వచ్చి పదేళ్లు అవుతున్నా, ఒక్కసారి కూడా గ్రూప్-1 పోస్టులు భర్తీ కాలేదు. గత నోటిఫికేషన్ రద్దు చేసి, మొత్తం 563 పోస్టుల భర్తీకి కమిషన్ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రూప్-1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గత నోటిఫికేషన్ సమయంలో దరఖాస్తు చేసుకున్నవారు తాజా నోటిఫికేషన్ కు ఎలాంటి ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరంలేదు. సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14న సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. గరిష్ఠవయోపరిమితి 44 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాలకు పెంచారు. 83 'గ్రూప్-2' పోస్టుల భర్తీకి గతంలోనే నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే పరీక్షా తేదీలను వాయిదా వేస్తూ వచ్చింది గత ప్రభుత్వం. చివరగా నవంబర్ నెలలో గ్రూప్ 2 ఎగ్జామ్ రీషెడ్యూల్ చేయగా.. ఎన్నికల షెడ్యూల్ కారణంగా ఈ ఏడాది జనవరిలో నిర్వహించడానికి రీషెడ్యూల్ చేసింది గత బోర్డ్. అంతలోనే ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పీఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని నియమించింది. ఈ క్రమంలో ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించారు. మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణలో 'గ్రూప్-3' ఉద్యోగాల భర్తీకి టీఎస్ పీఎస్సీ 2022 డిసెంబరు 30న నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1363 ఖాళీలను భర్తీ చేయనున్నారు. పలు విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, ఆడిటర్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్ ఆడిటర్, అకౌంటెంట్ పోస్టులను టీఎస్ పీఎస్సీ భర్తీ చేయనుంది. గ్రూప్-3 పరీక్షలను నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహిస్తామని ప్రకటించారు. తెలంగాణ నిరుద్యోగులకు బిగ్ అలర్ట్. టీఎస్‌పీఎస్సీ(÷ుఖాఅ) కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల షెడ్యూల్‌ను(ఇలీజీప ÷ుఇఠ।టబ్గీ।÷) ఖరారు చేసింది టీఎస్‌పీఎస్సీ. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ తాజాగా ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రకటించింది.

## మలుకు నోచుకోని దొంగ హామీలను ఇచ్చారు

వినయ్ భాస్కర్ మండిపాటు

హైదరాబాద్,మార్చి6: ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాలసముద్రంలోని ఏకాశీల పార్క్ ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అమలుకు నోచుకోని దొంగ హామీలను ఇచ్చారన్నారు. ఆరు గ్యారెంటీ ల పథకాలను చెప్పి ఏవి కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలను రద్దు చేస్తూ.. గత ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.గత ప్రభుత్వం గతంలో అక్టోబర్ నెలలో లే అవుట్ రెగ్యులేషన్ స్కీమును అమలు చేయాలని నిర్ణయం తీసుకుంటే.. ఆనాటి ప్రతిపక్ష నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎల్లారీస్ రెగ్యులేషన్ ఉచితంగా చేస్తామని చెప్పారని ఆయన అన్నారు. కానీ.. ఈరోజు మాట మార్చి 20,44,000 మంది అప్లై చేసుకుంటే పేద, మధ్యతరగతి వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఖజానాన్ని నింపే విధంగా, 20 కోట్ల ఆదాయం వచ్చేలాగా పేద,మధ్య తరగతి ప్రజల పైన భారాన్ని మోపుతున్నారని ఆయన అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ప్రజల పక్షాన నిలబడాలని ఈరోజు అన్ని నియోజకవర్గాలలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టమని చెప్పారని, అందులోని భాగంగానే కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ గారి ఉద్యానవనం ముందర ప్రజాస్వామ్య బద్ధంగా ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు వినయ్ భాస్కర్.

## ఢిల్లీలో భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించిన భర్త

న్యూఢిల్లీ,మార్చి6: దేశ రాజధాని ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. క్షణికావేశంలో ఓ వ్యక్తి అనుమానంతో తన భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో బాధితురాలి శరీరం పూర్తిగా కాలిపోయింది. సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మంటల్లో కాలిన మహిళను ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం ఓ ఇంట్లో మంటలు చెలరేగినట్లు, అక్కడ కొందరు మంటల్లో చిక్కుకున్నారని బేగంపూర్ పోలీస్ స్టేషన్ కంట్రోల్ రూమ్ కి కాల్ వచ్చిందని డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ జిఎస్ సిద్ధూ తెలిపారు. వెంటనే పోలీస్ బృందాన్ని సంఘటనా స్థలానికి పంపించి విషయం తెలుసుకున్నారు.
సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బృందం ప్రమాద స్థలిని పరిశీలించగా ఆ ఇంటి మెయిన్ డోర్ లోపలి నుంచి లాక్ వేసి ఉండటాన్ని గుర్తించారు. ఈలోగా అగ్నిమాపక సిబ్బంది ఘటానా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు.పోలీసులు ఆ ఇంట్లో తనిఖీ చేయగా తీవ్రంగా కాలిన ఒక మహిళ స్పృహ లేకుండా పడి ఉంది. ఆమెను వెంటనే ఆసుత్రికి తరలించగా ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఈ ఘటనలో గాయపడిన వ్యక్తిని, ఇద్దరు కుమార్తెలను మరొక ఆసుపత్రిలో చేరారు. అయితే అక్కడి నుంచి మరొక %ూజ=% కాల్ వచ్చింది. పోలీసు బృందం వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. గాయపడిన వ్యక్తి మృతురాలి భర్త అని తెలుసుకున్నారు. మృతురాలి కుమార్తెలలో ఒకరు అక్కడ జరిగిన విషయం పోలీసులకు తెలిపింది. మా నాన్న ఎప్పుడు తాగుతూ ఉండేవాడని తన తల్లితో తరుచూ గొడవపడుతుంటాడని ఈ నేపథ్యంలో తన తల్లితో గొడపడి కిరోసిన్ పోసి నిప్పంటించాడని పేర్కొంది. నిందుతుడిపై ఐపీసీ 302 సెక్షన్ క్రింద ఎఫ్ఐఆర్ నమోదు చేసారు.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ శాఖ - సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, MB సర్కిల్: ఆదిలాబాద్
E-Procuremetn Short tender Notice NIT No: 14/SE/MB/ADBD/2023-24 Dt: 05.03.2024
పనుల పేరు: మిషన్ భగీరథ 2023-24 రాష్ట్ర ప్రణాళిక O&M గ్రాంట్ కింద బటర్ ఫ్లై వాల్వ్‌ల సరఫరా మరియు ఫిక్సింగ్ మొత్తం ECV: 35.24 లక్షలు. టెండరుదారులు 07.03.2024 మ॥ 3.00 గం॥ల నుండి టెండర్ షెడ్యూల్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు చివరి తేదీ 14.03.2024 మ॥ 3.00 గం॥లు. మరిన్ని వివరాలను ఆన్‌లైన్‌లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్: ఆదిలాబాద్
DIPR R.O. No. : 2916-DP/CL/ADVT/1/2023-24, Date: 06-03-2024

CHANGE OF NAME
I, Mrs. GANGASANI BARATHAMMA W/o Gangasani Damoder Reddy R/O 2-2-489/B, burzu lane Amberpet, Hyderabad-500013 TS. House wife know as "GANGASANI BHARATHI" For the purpose of passport.

# 8 న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సభను విజయవంతం చేయండి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా రాజర్షి షా పదవీ బాధ్యతలు



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్ గా రాజర్షి షా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల బదిలీల లో బాగంగా ఇక్కడి నుండి మెదక్ జిల్లా కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాజర్షి షా నియమించింది. ఈ మేరకు ఆయన పదవీ



బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా పిఓ ఐటీడీఏ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామ ల దేవి, జిల్లా మైనారిటీ కార్పో రేషన్ అధి కారి రాథోడ్ రమేష్, జిల్లా సమాచార పౌరసంబం ధాల శాఖ అధికారి తదితర జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అదికారులు పుష్ప గుచ్చంలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం




నేరడిగొండ మార్చ్ 6( ప్రజాజ్యోతి):
మండలంలోని మాట్లోద్ది గ్రామంలో, నూతనంగా నిర్మించిన అంజనేయ మందిరము లో బుధవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమా లు జరిగాయని, ఆంజనేయ ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామం ఆధ్యాత్మికంగా భక్తి భావంతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎటు వంటి కలహాలు లేకుండా జీవితాన్ని గడపాలని అన్నారు , ఈ కార్య క్రమం లో ఆయనతో పాటు మండల ఎంపీపీ రాథోడ్ సజన్, బిఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల నుంచి వచ్చిన అంజనేయ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ గూటికి కోనప్ప?

### జెడ్పీ చైర్మన్‌తో సహా సర్వంసిద్ధం

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజాజ్యోతి)



ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీ కి గుడ్ బై చెప్పనున్నారు. అం దుకు సర్వం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ కోనే రు కృష్ణారావు తో సహా ఆయన బిఆర్ఎస్ పార్టీకి గుడ్బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకు నేందుకు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోం ది.రెండు, మూడు రోజుల్లో మూకుమ్మడిగా కాంగ్రె స్ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోనే తి రుగులేని రాజకీయ నేతగా పే రున్న కోనేరు కోనప్ప ఇటీవల మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో తన సోదరుడు జెడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, ఐదుగురు ఎంపీపీలు, నలుగు రు జడ్పీటీసీలు, కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ తో సహా భారీ సంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకో వడం రాజకీయ వర్గాల్లో చర్చ నీయాంశంగా మారింది.

## ఆదిలాబాద్‌లో మీసేవ సెంటర్ల తనిఖీ



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ఈ.యస్.డి. మీసేవ కమిషనర్ రవికిరణ్, యస్.పి. యం. నర్సింహా బజ్జురిలో ఆదేశాల మేరకు అదిలాబాద్ లో పలు మీసేవ సెంటర్ లను ఈడీఎం రవి బండి తనిఖీ చేశా రు. మునిసిపల్ రమాదేవి, ద స్నాపుర్ బిస్మిల్లా, భుక్తాపుర్ శ్రీధర్, భాస్కర్, గోవర్ధన్ తదిత ర సెంటర్ లను తనిఖీ చేశారు. మీ సేవ కేంద్రాల వారి పని తీ రు పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుం డా మంచి సేవలు ఇవ్వాలని సూచించారు. జాబ్స్ నోటిఫికే షన్ వస్తున్న నేపథ్యంలో సిటిజ న్స్ యొక్క కరెక్ట్ డాక్యుమెంట్స్ అప్డేట్ చేయాలని వివరించా రు. ఎటువంటి అధిక రుసుం తీసుకోకుండా సరయిన సేవలు ప్రజలకు అందజేయాలని చెప్పారు.

## ఆదివాసి మహిళా సంఘం తు డుందెబ్బ అదిలాబాద్ జిల్లా కమిటీ



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజాజ్యోతి)

అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఈ నెల 8 న ఘణంగా నిర్వహించ నున్నట్లు ఆదివాసి హక్కుల పోరాట స మితి తుడందెబ్బ మహిళా క మిటీ సభ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. ఆ రోజు మధ్యా హ్నాం 12 గంటల నుండి ,4,00 గంటల వరకు జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో సగభాగమై న స్త్రీ ఆధునిక యుగంలో కూడా వివక్షతకు గురవుతూనే ఉందని, తరాలు మారినా మ హిళ తలరాత మారలేదని, స్త్రీ చరిత్ర లేనిదే ప్రపంచ మార్పు లేదని, ఆదివాసి స్త్రీ రక్తం చుక్క రాని చరిత్ర అంటూ లేదని, అ డు గడుగునా స్త్రీల బలహీనత లను బానిసగా మార్చి మతాల ముసుగులో మన ధర్మం కన్ను సన్నల్లో మన దేశం మహిళను అనీచి వేస్తూనే ఉందని అన్నారు. ప్రపంచ సా మ్రాజ్య వాద విష సంస్కృతిలో అంగడి సరుకుగా వ్యాపారం చేస్తూ పురుషాదిక్యత కొనసాగు తుందని పేర్కొన్నారు. పారిశ్రామికంగా అ భివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు తాము విలాస వ్యాపార వస్తువులం కాదు మేము కూడా సంఘ జీవులమని, దేనిలో త క్కువ కాదు అంటూ 28, 2, 1909, న శ్రామిక మహిళలకు జీవించే హక్కు కల్పించాలని డిమాండ్ తో మొదలైనవి అ మెరికా దేశంలో ప్రారంభమై ర ష్యా, జర్మనీ, డెన్మార్క్, ప్రపంచ మంతట పోరాటాలు కొనసాగి నాయి అని, మహిళా లోకం గొంతెత్తి న రోజు అదే 8 ఫిబ్రవరి 1909 రోజు తర్వాత,1910 రెండవ శ్రామిక మహిళ అంత ర్జాతీయ సదస్సులో క్లారజెట్కి న్ మహిళలకు పనిచేసే ప్రదే శాల లో మెరుగైన సౌకర్యాలు శ్రమకు తగ్గ వేతనం పని గంట లు తగ్గించాలని, వివక్షత, అస మానతలు వ్యతిరేకంగా ఓటు హక్కు కోసం పోరాడారని, ఆక లితో అసమానలతో చావడం కన్నా పోరాడుతూ చావడమే మేలు అనే నినాదం ప్రపంచాన్ని కదిలించిందని, అంతర్జాతీయ వీధుల్లో చర్చకు వచ్చిందని, మ హిళల ఐక్యతను పెంపొందించ డానికి ఒక వేదిక కావాలని, ప్ర పంచ దేశాలు మహిళా దినోత్స వం రోజును ప్రకటించాలని పిలుపునివ్వడం జరిగిందని తె లిపారు. 1997 న ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సభ్యదేశాలు జ రుపుకోవాలని పిలుపునివ్వడం జరిగిందని, అప్పటినుండి మ హిళా లోకం అంతా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సభల నుండి పిలుపునిస్తూ విముక్తి తో పాటు స్త్రీసమస్యతో పాటు సామాజిక సమస్యలు ముడి పడి ఉన్నాయని, దోపిడీ దౌర్జ న్యం,మోసాలు, మూలాలను గుర్తించకుండా స్త్రీ విముక్తి కా జాలదని, సమాజం మార్పు రాదని, సమానత్వపు హక్కు లు అందవని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటాలకు భాగ్య స్వాములవుతూ ప్రాణ త్యాగం చేసిన వీర నారు లు రాణి దుర్గావతి, సమ్మక్క సారలమ్మ, సావిత్రి బాయి, పూలే, రంగవల్లి, పద్మక్క, బెల్లి లలిత, తదితరులు భూమి, బుక్తి, విముక్తి కై పోరాడిన వీరవనితలు ఇంద్రవెల్లి వెట్టి ఇస్రుబాయి, ప్రాణ త్యాగాలను గుర్తించి మహిళా లోకం మేలు కొని ముందుకు సాగాలని, వారి ఆశయ లక్ష్యం ప్రపం చ మహిళల హక్కులు స్వేచ్ఛ సమాన త్వం పీడిత దళిత బహజను మైనార్టీ ఆదివాసి మహిళలపై మనదేశంలో ప్రతిరోజు ఏదో ఒకచోట లైంగిక అత్యాచారం, హత్య, వరకట్నం, పరువు, ప్రేమ కోసం యాసిడ్ కిరోసిన్ మంటల్లో కాలిపోతూనే ఉందని అణచివేత, గృహ హింస జరు గుతూనే ఉందని ఆమె పేర్కొ న్నారు. దీనికి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలు తక్కువేమీ కాదని, ఆదివాసి ప్రాంతాల్లో మహిళల పై అధికారికంగా అత్యాచారాలు,హత్యలు, పచ్చని అడవు ల్లో ఎర్రని రక్తపు మరకలు కనిపిస్తాయని, మాట్లాడే గొంతు కులను నొక్కడం, కష్టాలు కన్నీ ళ్లు రాని రోజు అంటూ లేదని, నిత్యాకృతంగా మారిందని వాపోయారు. ఆదివాసి ప్రాంత స్వయంప్రతిపత్తికై నేత్తటి సాక్షిగా రాజ్యాంగ హక్కుల రక్షణకు ఉద్యమాలు చేసినారు, ఆదివా సి అస్తిత్వం కాపాడుకునే సమ స్య ఏర్పడిందని, ఈ క్రమం లో ఆదివాసి మహిళలై ఆది వాసి హక్కులను రక్షించిన మహిళా మణులను త్యాగాలను గుర్తించవలసిన అవసరం ఉందని, ఆదివాసి సమాజమే మాతృ స్వామిక సమాజం, బయటి సమాజం కంటే భిన్నం ప్రకృతిని స్త్రీమూర్తులను దైవంగా కొలు స్తారని, ఇటువంటి సమాజంపై మహిళలపై సాంస్కృతి సాంప్ర దాయాలపై దాడి జరుగుతుందని, ఈశాన్య భారతదేశంలో ఆదివాసి మహిళలపై శాంతి పేరిట అరాచక క్రూరత్వం, అత్యాచార హత్యలు, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, నిర్భయ, దిశ లాంటి చట్టాలు ఎన్ని ఉన్న ఆదివాసి మహిళలకు న్యాయం జరగనీ పరిస్థితి నెలకొందనీ,ఈ క్రమంలో ఆదివాసీ మహిళలపై కేసులు, కోర్టుల చుట్టూ తిప్పు తున్న పరిస్థితి కాబట్టి ఐక్య ఉద్యమాలు చేయవలసిన అ వ సరం ఎంతైనా ఉందన్నారు.

మహిళలకు చట్టబద్ధహక్కులు ఎన్ని ఉన్నా స్త్రీలను వ్యాపార వస్తువుగా, ఆ బలాలుగా, పిల్లలు కనే యంత్రంగా భావి స్తున్న మత సాంప్రదాయాల విషచక్ర సమాజంలో కుటుం బం నుంచి మొదలుకొని విద్య, ఉద్యోగ, ఆర్థిక సామాజిక, రాజకీయ రంగాల్లో స్త్రీలు అనేక రకాలుగా, వివక్షత అనిచి వేతకు, భద్రత సమానత్వం, సామాజిక న్యాయం, సంపూర్ణ అవకాశాలు సాధించడంలో వెనుకంటే ఉన్నారని అన్నారు.

దీనికి తోడు కించపరిచే,దిగజా రిచే వ్యాపార ప్రకటనలు, సిని మాలు, సీరియల్స్, నీచ సం స్కృతికి వ్యతిరేకం గా, చైతన్య పరచడం ఎంతైనా అవసరం ఉందని అన్నారు. దీర్ఘాలిక తక్షణ పరిష్కారాలు రెండింటిని పట్టించుకోవలసిందేనని, ఎవరు ఒంటరిగా విముక్తి కాలేరని, మహిళా సంఘతిత శక్తి ఎంతో అవసరమని, అనచ బడిన, దగప డిన, పీడిత, దళిత, బహజన, మైనార్టీ, ఆదివాసి, కార్మిక, కర్షక, శ్రామిక మహిళ లకు అండగా నిలబడి మహిళా విముక్తి పోరాటం భావిత రానికి అందిద్దాం ఆని పిలుపు నిచ్చారు. ఈ పురుషాధిక్య స మాజంలో మహిళ కు సమా నంగా సమ న్యాయం రాజకీయ సామాజిక భాగస్వామ్యం చేయ మని కోరుతున్నామని అన్నా రు. దీనిపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 8 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని జిల్లా పరి షత్ కాన్ఫరెన్స్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సభ నిర్వ హిస్తున్నామ న్నారు. జిల్లాలోని అన్ని వర్గాల మహిళలు, ప్రజలు, ప్రజాస్వా మిక వాదులు, బుద్ధి జీవులు, విద్యార్థిని విద్యార్థులు, నిరు ద్యోగులు, మేధావులు, సామా జిక కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.

## దస్తురాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల ఎస్ఓపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

వి.జే.ఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్.

నిర్మల్ మార్చ్ 6 ( ప్రజాజ్యోతి )



నిర్మల్ జిల్లాలోని దస్తురాబాద్ మండల కేంద్రం లో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాలలో విద్యార్థులు అనేక రకమైన సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల యొక్క ఎస్ ఓ విద్యార్థుల పట్ల ఏమాత్రం శ్రద్ధ వహిం చకుండా ఇష్ట రాజ్యా ంగ వ్యవహరిస్తూ విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం నీటి సౌకర్యం ఇలాం టి ఎన్నో సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఎస్ ఓ కి విద్యార్థులు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవ హరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగా టమాడుతున్న ఎస్ ఓ ని తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయా లని వి జె ఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ డిమాండ్ చేశారు .లేనియెడల విద్యార్థులతో కలిసి వి జె ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ నిర్మల్ పట్టణ అధ్యక్షులు రాజు, పోశెట్టి, శేఖర్ ,గంగాధర్ ,నిర్మ ల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కార్యదర్శిలు లతా సుమా మౌనిక లక్ష్మి సంధ్యారాణి పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)



అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ది చేకూరేలా అధికా రులు చర్యలు తీసుకోవాలని నూతన జిల్లా పాలనాదికారి రాజర్షి షా అన్నారు.బుదవారం బాధ్యతలు స్వీకరి ంచిన అనం తరం జిల్లా పాలనాధికారి జైన ద్ మండలం తహసీల్దార్, ఎంపి డివో కార్యాలయాల లో ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ధరణి, ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ నీ పరిశీలించి దిశా నిర్దే శం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కా రానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పారదర్శకంగా చేయాల న్నారు. అర్హత ఉన్న ప్రతి దర ఖాస్తును ఆమోదించి, న్యాయం చేయాలన్నారు. తిరస్కరణ కు గురయిన దరఖాస్తు కు తగు కారణం పొందుపర్చాలన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి పథకా ల ద్వారా అర్హులైన వారందరూ ప్రయోజనం పొందేలా, అన్ని ఎంపిడివో, మునిసిపల్ కార్యా లయాల్లో ప్రజాపాలన సేవాకేం ద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలి పారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకో లేక పోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులో సరైన వివరాలు నమోదు చేయని వారికో సం ప్రజాపాలన కేంద్రాలని, పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వర కు పనిచేస్తాయన్నారు.అంతకు ముందు నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా ను ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్, జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది పుష్పగుచ్ఛం అందిం చి స్వాగతం పలికారు.జిల్లా పా లనాధికారి సమావేశం మందిరంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన సేవా కెంద్రాల నిర్వహణ పై సంబంధి త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం పీడీ ఓ, మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాల న సేవ కేంద్రాలలో ప్రజలు ప్రజా పాలన కు సంబందించిన దర ఖాస్తులను సంబంధిత అధికా రులు స్వీకరించి డాటాను సక్ర మంగా తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో తగి నన్ని దరఖాస్తులు చేసుకునేం దుకు అన్ని ఏర్పాట్లు కల్పిం చాలని అన్నారు. ఇప్పటి కే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పథకాల కోసం ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ఏవైనా తప్పులు నమోదైతె సరిచేయా లని తెలిపారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందికి ప్రజాపాలన సేవా కేంద్రాల పట్ల అవగాహన కల్పిం చాలని, మిషన్ భగీరథ ద్వారా వేసవిలో నీటి ఎద్దడి తలెత్త కుండా చర్యలు చేపట్టాలని , అందుకు సంబంధించిన పను లు సత్వరమే ప్రారంభించాలని అన్నారు.ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని వారు మండలాల్లో పర్యటించి పరిశీలించాలని ఆన్నారు. ఈ సమావేశం లో ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్ట ర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ వికాస్ మెహతో, తహసీల్దార్ ఎంపిడివో లు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేష్ రెడ్డి



నిర్మల్ మార్చ్ 6 ( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆర్డీవో , మండలాల ఎమ్మార్వో లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా కార్యక్రమంలో పాల్గొన్న బి జె ఎల్ పి నేత మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ మార్చ్ 6 ( ప్రజాజ్యోతి )

మహిళా స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవో సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ను వీక్షించిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి , బీజేపి సీనియర్ నాయకులు అయ్యన్న గారి భూమయ్య , రావుల రాంనాథ్ , ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ మార్చ్ 6( ప్రజాజ్యోతి )



నిర్మల్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంను జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారం



భించిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన బిజెఎల్ పి నేత మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ మార్చ్ 6 ( ప్రజాజ్యోతి )

మామడ మండలం జాతీయ రహదారి నుండి పులిమడుగు గ్రామం వరకు (1కోటి 95 లక్షల) రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడు తు బీటీ రోడ్డు పనులను అతి త్వరగా పూర్తి చేయాలని రోడ్డును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం

- రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్ అందించిన మంత్రి



మార్చి 6 (ప్రజా జ్యోతి ):రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ,అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని,మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం మంత్రి సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి వాడలో గృహజ్యోతి కార్యక్రమం క్రింద జీరో బిల్లులు లబ్ధిదారులకు అందించడం జరిగింది.సఫాయి వాడలో నివాసముంటున్న జన్ను స్వరూప సర్వీస్ కనెక్షన్ నెం: 10701-03583 వినియోగించిన యూనిట్లు: 128,మొత్తం: రూ 608 రూపాయలు, కొమురయ్య సర్వీస్ కనెక్షన్ నెం: 10701-02038 వినియోగించిన యూనిట్లు: 60 మొత్తం: రూ 233 రూపాయలు గృహజ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లులను వారికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు.గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని,దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్,డిఈ నాగేశ్వర రావు,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి



**తొర్రూరు, మార్చి 6 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న వివిధ విభాగాల లో పని చేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలను వెంటనే విడుదలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. నేడు తోరూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు కార్మికులతో కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ 12 నెలల వేతన బకాయిలు 93 మంది కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రావిడెంట్ ఫండ్ వేతనాల్లో కట్టయిన కార్మికుల పేరుతో జమ కావటం లేదని అన్నారు. ఈ ఎస్ ఐ కార్డు లేక కార్మికులు అనేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటూ అప్పుల పాలవుతున్నారని అన్నారు. ప్రతి నెల 5వతారీఖున కార్మికులకు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రసాద్, కోశాధికారి అరవపల్లి వెంకన్న,యాకయ్య, నవీన్ బిక్షపతి, వెంకన్న మహేష్, రామస్వామి చంద్రయ్య, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు. స్పందించిన కమిషనర్ వీలైనంత తొందరలో సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

## ఉపాధిహామీ పనిదినాలను 200 రోజులకు పెంచాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్**



**తొర్రూరు, మార్చి 6 ( ప్రజా జ్యోతి ):** వ్యవసాయ పనులకు యంత్రాలు రావడం వల్ల వ్యవసాయ కూలీలకు కూలి పనులు దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 200 రోజులకు పెంచి కనీస వేతన చట్ట ప్రకారం ఉపాధి హామీ కూలీలకు వేతనాలు అందజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గుర్తురు కంటాయపాలెం గ్రామాలలో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి యాకూబ్ పరిశీలించి సదుపాయాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ ఎండాకాల అలవెన్స్ కింద మార్చి ఏప్రిల్ మే నెలలో ఉపాధి హామీ కూలీలకు వేతనాన్ని పెంచి ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ యంత్రాలు పెరగడం వల్ల కూలీలకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం కింద ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచలేని ఎడల నిరుద్యోగ భృతి ప్రభుత్వం అందజేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులను పట్టణాలలో కూడా వర్తింపజేయాలని అన్నారు. 60 సంవత్సరాలు దాటిన భూమి లేని నిరుపేద ఉపాధి హామీ కూలీలకు 5 వేల రూపాయల పెన్షన్ అందజేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలు పెన్షన్ ఎడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రదీప్ రెడ్డి



**తొర్రూరు, మార్చి 6( ప్రజా జ్యోతి ):** బిఆర్ఎస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టణ కేంద్రంలోని బీరప్ప నగర్‌కు చెందిన అనుమాండ్ల ప్రదీప్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో పదవి అప్పగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు సుధీర్,నల్లమాస ప్రమోద్, కాలు నాయక్, కుర్ర శ్రీనివాస్ గౌడ్,కర్నే నాగరాజు, తాళ్ల పెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**శాయంపేట మార్చి 6 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో, శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వాహనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8న మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ప్రథమ రుద్రాభిషేకం, 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అర్చనలు, అష్టోత్తర పూజలు, రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భావ పూజలు, భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మార్త రాజ్ కుమార్, ఆరుట్ల కృష్ణమాచారి పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి దేశాభివృద్ధి, నారీ శక్తితో వికసిత్ భారత్ సాధ్యం



నియోజకవర్గ ప్రభారి బెజాడి బీరప్ప

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 6 (ప్రజా జ్యోతి ):** భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాకార్యదర్శి ధర్మారపు వెంకన్న ఆధ్వర్యంలో డోర్నకల్ లో జరిగిన శక్తివంతం కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొని బెజాడీ బీరప్ప మాట్లాడుతు నారీ శక్తి ఈ ప్రపంచాన్ని నడిపించే శక్తి ,స్వామి వివేకానంద చెప్పిన ఈ తెలివైన మాటలను గుర్తు చేసుకుందాం స్త్రీ శక్తి యొక్క దేవత అయిన శక్తి యొక్క అవతారం తప్ప మరొకటి కాదు.ఒక్కసారి ఆమె ఆశీస్సులతో మన బలాలు అనేక రెట్లు పెరుగుతాయి.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మహిళ సంక్షేమం విద్య, ఆరోగ్యం, ఉపాధికి పెద్దపీట వేయడంతో పాటు రాజకీయ సాధికారతకు కృషి చేసింది, ఆడవాళ్లు ఆకాశంలో సగం అని మాటలకు చెప్పడం కాకుండా, ఆచరణలో చేసి చూపించి దేశంలో ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న మహిళ రిజర్వేషన్లను సైతం కల్పించింది మోడీ ప్రభుత్వం. మహిళ అభ్యున్నతికి సాధికారత కోసం గడిచిన దశాబ్ద కాలం నుంచి దేశంలో ఎన్నో మహిళా అభ్యున్నతి పథకాలను తీసుకు రావడం జరిగింది. ఆడపిల్లల జనాభా పెంపుదల కోసం బేటి బచావో బేటి పడావో... ఆడపిల్లల చదువుకు వివాహానికి భారం కాకుండా సుకన్య సమృద్ధి యోజన ఈ పథకం తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలలో నూటికి 85% విజయవంతమైనది, 9 నుంచి 14 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా టీకాలను ఉచితంగా అందిస్తుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందించింది. మహిళలను ఆర్థికంగా శక్తిమంతం చేసేందుకు దీదీ లక్పతి పథకం కింద డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు స్వయం ఉపాధి పథకం తో పాటు రుణాన్ని కూడా మంజూరు చేస్తుంది.. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద తల్లి బిడ్డలకు పౌష్టికాహారం అందించడం, కచ్చితంగా టీకాలు అందించడం మహిళా సంక్షేమ సాధికారత అభివృద్ధి కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుంచి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించింది.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం కన్వీనర్ బలుగురు వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు లింగం నాయక్, కరుణాకర్, భరత్, మండల ప్రధాకార్యదర్సులు కొమ్ము శోబాన్, చిన్న మహేశ్, మహంకాళి సురేష్, కన్నెబోయిన మహేష్, రవి,సత్యనారాయణ, గంద్ర వెంకట రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



**శాయంపేట మార్చి 6 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాల కరపత్రాలను బుధవారం దేవాలయ ఆవరణలో దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ ప్రథమ రుద్రాభిషేకం ఆరు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అర్చనలు అష్టోత్తర పూజలు రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల కళ్యాణం రాత్రి 12 గంటలకు లింగోద్భావ పూజలు రాత్రి 12 గంటల 30 నిమిషాలకు భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి,వేణుగోపాల్, రవికిరణ్,ఓదెలు,మణికంఠ పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచితంగా మందుల పంపిణీ



**దేవరుప్పుల మార్చి 6, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఏల సోమ సుందర్ ఫిబ్రవరి 11వ తేదీన తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సీతారాంపురం గ్రామంలోని ప్రేమసదన్ అనాథ వృద్ధాశ్రమాలయంలో నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ చేసి అనాథ వృద్ధుల మధ్య తన జన్మదినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఆశ్రమంలో ఉంటున్న అనాధ వృద్ధులు మాకు ఆరోగ్యపరంగా బీపీ, కంటి సమస్యలు ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని ఏల సుందర్‌కు తెలుపగా తన సొంత ఖర్చులతో ప్రతినెల మందులు పంపిస్తానని తెలిపారు. అందులో భాగంగానే నేడు ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం ఏల సుందర్-మంజులత దంపతులు బుధవారం వృద్ధాశ్రమానికి వెళ్లి వృద్ధులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనాధ వృద్ధులు ఆ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న, పలుసం నర్సింహా, ఉప్పుల స్వామాట్, జోగు ప్రదీప్, భాషిపాక ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు ఎవరు భయ ఆందోళనకు చెందద్దు

*** ఎస్ఐ రవి కుమార్**



**మంగపేట,మార్చి06(ప్రజా జ్యోతి):** మంగపేటలో గత మూడు నాలుగు రోజుల నుండి మంగపేట మండల పరిధిలో ఎవరో గుర్తుకు తెలియని వ్యక్తులు వస్తున్నారని చిన్నపిల్లలను ఎత్తుకొని వెళ్తున్నారని మరియు గత మూడు రోజుల క్రితం మతిస్థిమితం లేని ఒక వ్యక్తి మల్లూరులో సంచరిస్తుండగా అతనే చిన్నపిల్లలను ఎత్తుకొని వెళ్తున్నాడని కొంతమంది వీడియోలు తీసి వివిధ గ్రూపుల్లో పోస్ట్ చేయడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మంగపేట ఎస్సై గోదరి రవి కుమార్ సదరు వ్యక్తి గురించి విచారించగా అతని ఆచూకీ తెలిసి సదరు వ్యక్తి తాడ్వాయి మండలం భయ్యక్క పేటకు చెందిన కలుము జోగగా గుర్తించడం జరిగింది మతిస్థిమితం బాగోలేనందున అతను 15 రోజుల క్రితం ఇంటిలో నుంచి బయటకు వచ్చి ఊళ్లలో సంచరిస్తూ మంగపేట కు రావడం జరిగింది. కానీ కొంతమంది వ్యక్తులు అతనే చిన్నపిల్లలు ఎత్తుకుపోయే వ్యక్తిగా భావించి భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి అందువల్ల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఇలాంటి వదంతులను వ్యాప్తి చేసి ప్రజల్లో భయభయాందోళనలను గురి చేసినట్లయితే చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుందని హెచ్చరించారు. సదరు వ్యక్తికి సంబంధించిన సమాచారాన్ని అతని కుటుంబ సభ్యులకు తెలియజేసి ఈరోజు వారికి అప్పగించడం జరిగింది.

## జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం




**మలహార్ మార్చి 6 (ప్రజాజ్యోతి):** జాతీయ బీసీ సంఘంజిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్యనాయి మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామరకుంట గ్రామం యాదవ్ బీసీ ముద్దుబిడ్డ ఆత్మకూరు స్వామి యాదవ్ కి ఘనంగా సన్మానం చేశారు. కాటారం డివిజన్ జాతీయ బీసీ ఇన్చార్జ్ మారుమూల ప్రాంతంలో యాదవ బీసీ ముద్దుబిడ్డకు నేషనల్ శివరత్న అవార్డు రావడం చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నాం వారి సేవను గుర్తించినందుకు బహుజన సాహిత్య జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ గారికి తాటికొండ ఐలయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం బీసీ సంఘం నాయకులు మున్నూరు కాపు మండల అధ్యక్షులు భద్రపు సమ్మయ్య. బీసీకుల సంఘం సీనియర్ నాయకులు. యాదండ్ల .రామన్న. కొడాలి చిన్న మల్లు. బాపు. మల్లేష్. రా జయ్య. గట్టయ్యమల్లేష్.. అడ్డూరీ తిరుపతి. సతీషు. రాము. కొమురయ్య. సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు. జాతీయ ఇన్చార్జి జాతీయ గౌరవనీయులు. నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద 7వ నేషనల్ అవార్డ్స్. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కాటారం మండలం దామెర కుంట గ్రామ యాదవ బీసీ ముద్దుబిడ్డ శ్రీ. ఆత్మకూరి స్వామి యాదవ్ కీ నేషనల్ సేవ రత్న. అవార్డు రావడం చాలా సంతోషం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య నాయి.కాటారం డివిజన్ యాదవ మహాసభ సభ్యులందరూ అవార్డు కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలియజేశారు. ఈ మారుమూల ప్రాంతానికి నేషనల్ సేవరత్న అవార్డు ఇచ్చినందుకు. జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ కి భూపాల్ పల్లి జిల్లా అవార్డ్స్ ఎలక్షన్ అధ్యక్షులు. ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించిన పోలీసులు



**వెంకటాపురం మార్చి 6 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని జెడ్పీఎస్ఎస్ హైస్కూల్లో బుధవారం వెంకటాపురం పోలీసులు విద్యార్థులకు గంజాయి మాదక ద్రవ్యాలను ఉపయోగించడం వలన వచ్చే నష్టాలను వివరించడమైనది. అదే విధంగా ఎవరైనా సైబర్ నేరస్తుల వలన నష్టపోయినట్లయితే వెంటనే 1930కు ఫోన్ చేయవలసిందిగా విద్యార్థినీ విద్యార్థులకు తెలియపరచడమైనది బాల్యవివాహాలు వాటి వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించడమైనది ఫోక్సో చట్టం గురించి మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని గంజాయి వినియోగించినా,అమ్మిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని ఎవరైనా గంజాయి వినియోగించిన అమ్మిన వారి వివరాలను మాకు తెలిపరచవలసిందిగా ఫోన్ నెంబర్లను విద్యార్థిని, విద్యార్థులకు ఇవ్వడం అయినది అదే విధంగా మరికొద్ది రోజులలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి కావున పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలియపరచడమైనది.18 సంవత్సరాలు వయసు లేని వారికి ద్విచక్ర వాహనాలు ఇచ్చినట్లయితే వాహనాన్ని డ్రైవింగ్ చేసిన వారిపైన వారి తల్లిదండ్రుల పై కూడా కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## టేకుమట్ల నుండి నావబుపేట వరకు రోడ్డు నిర్మాణం చేయాలి

***సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

**టేకుమట్ల మార్చి 07 ప్రజాజ్యోతి న్యూస్ :** నవాబుపేట సుబ్బక్కపల్లె సోమనపల్లి అంకుశాపూర్ టేకుమట్ల వరకు ఉన్నటువంటి రోడ్డు గుంతలతో అధ్వానంగా ఉన్నది గత పాలకులు రోడ్డు నిర్మాణం చేయడంలో విఫలమైనారు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు టూ వీలర్స్ గాని ఫోర్ వీలర్స్ గాని ఈ రోడ్డు వెంట పోవాలంటే ఎక్కడ ప్రమాదం జరుగుతుందని భయభ్రాంతులకు గురవుతున్నారు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన టేకుమట్ల నుండి హనుమకొండకు పోవడానికి సులువైన మార్గంగా ఉంటుంది కానీ పాలకుల నిర్లక్ష్యం మూలంగా పనులు చేపట్టకపోవడం వలన రోడ్డు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా ఉన్నది ఇకనైనా నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టి పెట్టి నిధులు మంజూరు చేయించి తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాం.



## మహాశివరాత్రికి రామప్పకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 06(ప్రజా జ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ రామప్ప దేవాలయానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. వరంగల్ 2 - డిపో మేనేజర్ జి సురేష్ మాట్లాడుతూ..

శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా రామప్ప సందర్శించే భక్తుల సౌకర్యార్థం వరంగల్-2 డిపో నుండి టిఎస్ఆర్టీసి ప్రతి అర్ధ గంటకు ఒక బస్సు చొప్పున ఏర్పాటుచేసినట్లు తెలిపారు. హన్మకొండ నుండి రామప్పకు ఎక్స్ ప్రెస్ బస్సు చార్జి 100/- పిల్లలకు 60/-, ములుగు నుండి రామప్పకు బస్సు ఛార్జ్ 40/ -పిల్లలకు 30/- ఉంటుందని వరంగల్-2 డిపో మేనేజర్ జి సురేష్ తెలిపారు.ఈ అవకాశాన్ని భక్తులు ప్రయాణికులు పిల్లలు పెద్దలు వినియోగించుకోవాలని తెలియజేశారు.



# మస్జీద్‌ల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

– మండల అధికారులకు వినతిపత్రాలు

అందజేసిన మండల ముస్లిం కమిటీ నాయకులు

– రంజాన్ మాసంలో మస్జీద్‌ల వద్ద పరిశుభ్రత ఏర్పాట్లు

– నిరంతర విద్యుత్ కొరకు వినతి

**(ప్రజాజ్యోతి,నందిపేట్)** రానున్న పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ నందిపేట్ డొంకేశ్వర్ మండల ముస్లిం కమిటీ నాయకులు వివిధ శాఖ మండల స్థాయి అధికారులకు బుధవారం వినతి పత్రాలు అందజేశారు. వినతి పత్రం లో ముస్లిం కాలనీలలో పరిశుభ్రతపై దృష్టి సారించాలని అదేవిధంగా నిరంతర విద్యుత్ ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా మండల్ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ మాట్లాడుతూ మార్చి 12 నుండి ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ప్రారంభం కానుంది కావున ముస్లిం కాలనీలలో మరియు మసీదులకు వెళ్లే రోడ్లను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా ముళ్ళపదలు లాంటివి తొలగించి విధి దీపాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఎండిఓ కి విద్యుత్ అంతరాయం లేకుండా చూడవలసిందిగా విద్యుత్ అధికారులకు అలాగే సంబంధిత మండల స్థాయి అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తొండకూర్ మసీదులో కమిటీ మండల అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ అధ్యక్షతన మండల ముస్లిం కమిటీ సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు.

**లీగల్ అడ్వైజర్‌గా మొహ్మద్ పర్వేజ్ ఖాన్**

నందిపేట్ మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ మొహ్మద్ పర్వేజ్ ఖాన్ ను మండల ముస్లిం కమిటీ యొక్క లీగల్ అడ్వైజర్ గా 2 సంవత్సరల కాల పరిమితితో నియామక పత్రాన్ని అడ్వొకేట్‌కు బుధవారం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్బర్ కోశాధికారి మహీముద్ మిడియా కార్యదర్శి షాదుల్లా, ఉపాధ్యక్షులు మోయిన్, ఫరీద్, ఈసీ మెంబర్లు చాంద్ పాషా ,డాక్టర్ జావేద్ ,వివిధ గ్రామ మసీద్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మహిళ శక్తి వందన్ అభియాన్




**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 06 :** భారతదేశ మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమం పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కుర్రోళ్ళ శ్రీధర్ అన్నారు. రెంజల్ మండల కేంద్రంలో రైతు వేదికలో బుధవారం శక్తి వందన్ అభియాన్ కార్యక్రమాన్ని స్క్రీన్ ద్వారా మహిళలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపీపీ లోలపు రజిని, జెడ్పిటిసి మేక విజయాలు పాల్గొని మాట్లాడుతూ... నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మహిళలకు ఐదు సంవత్సరాల్లో 6382 కోట్ల రుణాల పంపిణీ చేయడం జరిగిందని, పేదింటి మహిళలకు సొంతిల్లు ఉండాలని, ప్రధాన మంత్రి ఆవాసన యోజన పథకం ద్వారా పేద కుటుంబాలకు అందించారని, చట్టసభల్లో మూడు స్థానాలకు మహిళలకు రిజర్వేషన్ బిల్లును అందించారని అన్నారు. మహిళలకు శిక్షణ ఇచ్చి లక్ష రూపాయల ఆదాయాన్ని కల్పించే లక్పతి దీది, వీధి వ్యాపారస్తులకు ఎలాంటి పూచికత లేకుండా రుణాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులకు శిష్యులకు పౌష్టికాహారం, ఉజ్వల కనెక్షన్లు, ముద్ర రుణాలు, ఐదేళ్ల వరకు ఉచిత రేషన్, సుకన్య సమృద్ధి యోజన పథకం, ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళలకు కొరకు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగులపల్లి గోపికృష్ణ, వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్, బిజెపి ప్రధాన కార్యదర్శులు ఇర్ల రాజు, పోచయ్య, నాయకులు బోడ పోశెట్టి, శ్రీను, ఒడ్డేన్న, సాయిబాబా, సాయి గౌడ్, మహిళలు తదితరులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

– జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్






**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 6.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది నిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేయాలని సూచించారు. ఆస్పత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు. రోగులు వ్యర్థ పదార్థాలను చెత్త డబ్బాలోనే వేయాలని చెప్పారు. శానిటేషన్ ఏజెన్సీ పనులను ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వృధా నీటిని ఇతర పనులకు వినియోగించాలని చెప్పారు. కొత్త గదుల నిర్మాణం వద్ద ఉన్న ఇసుక, కంకర ను తొలగించి రోడ్డును లెవెల్ చేయాలని తెలిపారు. పనికిరాని వస్తువులను తీసివేయాలని సూచించారు. మార్చురిగదిని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాజీవ్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.

# కంపు కొడుతుంది పట్టించుకోరా?





**బిచ్కుంద మార్చ్ 6 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ నుండి పాత బస్టాండు కు వెళ్లే మార్గంలో మటన్ మార్కెట్, చికెన్ మార్కెట్ కు అనుమతులు ఇవ్వడంతో ప్రతి బుధవారం సంత జరిగిన తర్వాత చికెన్, మటన్ , చేపల వ్యర్థాలను సమీప మురికి కాలువలో పడేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు మురికి కాలువలకు సరైనడ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆ ప్రాంతమంతా కంపు కొడుతోంది. ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో కాలనీలో దుర్వాసన వెదజల్లుతోంది. దోమల బెడద పెరుగుతోందని దీంతో రోగాలను బారిన పడుతున్నామని గత రెండు సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో మురుగునీరు రోడ్డుపై పారుతున్న పంచాయితీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని సమీప కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు పారిశుద్ధ్య వారోత్సవాలను భాగంగా బిచ్కుంద గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పినప్పటికిని పంచాయతీ అధికారుల మాటలు ప్రచారానికే పరిమితం అవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోని పట్టించుకోని నాన్ వెజ్ వ్యర్థాలను ఊరికి అవతల పారవేసి బస్టాండ్ సమీపంలో సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు

# అంగన్వాడి ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్06 :** ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. రెంజల్ మండలంలోని కూనేపల్లి గ్రామం అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి కేంద్ర పిల్లల తల్లులైనటువంటి మహిళలకు వ్యాసరచన, రంగోలి పోటీలు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు పోషక ఆహారాన్ని అందజేశారు. పిల్లల యొక్క ప్రీస్కూలు మెనూ ప్రకారం భోజనము మరియు టైం టేబుల్ ప్రకారం ఎల్కేజీ ,యూకేజీ బుక్స్ చెప్పడం జరుగుతుందా లేదా అనేది గమనించడం జరిగింది. తల్లులందరికీ టోల్ ఫ్రీ నెంబర్ల గురించి మహిళా సాధికారత గురించి పోషకాహారం గురించి శానిటేషన్ గురించి అన్ని విషయాలు వాళ్లకు క్షుణ్ణంగా చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

# సీసీరోడ్లు ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చ్ 6.** మండలంలోని సర్దాపూర్ గ్రామానికి 10 లక్షల సిసి రోడ్డు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తండాలకు అడగగానే 10 లక్షల సిసి రోడ్డు మంజూరు చేసినందుకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి మాచారెడ్డి మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జరుల తిరుపతి, సీనియర్ నాయకులు బన్సీ నాయక్, రాజు నాయక్, బోజ్యా నాయక్, రవి నాయక్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు,

# కేజీవీబీ హాస్టల్లో మెడికల్ క్యాంపు నిర్వహణ



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మార్చ్ 06** మండలం కేంద్రంలో ఉన్న కేజీవీబీ హాస్టల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అనారోగ్య లక్షణాలు ఉన్నటువంటి విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డా చైతన్య పిల్లలకు పరీక్షలు చేయడం జరిగింది. అవసరం ఉన్న విద్యార్థినులకి ఆయుర్వేదం మందులు కూడా ఇవ్వడం జరిగింది. కొందరు పిల్లలకి రక్త పరీక్షల నిమిత్తం టి హబ్ కి రెఫెర్ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పిల్లలకి ఆరోగ్య పరంగా సమస్యలు ఉంటే త్వరగా సమాచారం ఇవ్వాలని అన్నారు. 10వ తరుగతి ఎగ్జామ్స్ సమీపించడం తో పిల్లల కు మనోధైర్యాన్ని కల్పించారు. సలహాలు సూచనలు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రత ఉండాలి అని వార్డెన్ కి చెప్పడం జరిగింది. ఎండాకాలం లో తీసుకోవలసిన తాగు జాగ్రత్త లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భీమ్, ఆయుష్ సిబ్బంది శ్రీహరి,శ్రీధర్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఎల్ ఆర్ఎస్ ఫీజుల వసూలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 6.** బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల నుండి ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చెయ్యడాని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ తరపున మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ నిట్టు జాహ్నవి సాయి సుదీర్, కామారెడ్డి నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం, మహిళా విభాగం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ధర్నా

– పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి







**బాల్కొండ, ప్రజా జ్యోతి** ఇన్నిరోజులు ఓపికతో బరించాము. ఇక ఆట మొదలైంది ,ప్రభుత్వ తప్పుల పై వేట కూడా ఈరోజు నుండి మొదలైంది. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు నిలదీస్తూనే ఉంటాం. మూడు నెలలు అయినా రైతులకు ఇంకా రైతు బందు పడలేదు. అధికారం లోకి వచ్చి కాంగ్రెస్ అమలు చేసింది ఉచిత బస్సు ప్రయాణం ఒకటే. ఉచిత బస్సు తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కేసీఆర్ ను,బి అర్ ఎస్ పార్టీని బొంద పెడుత అంటూన్న రేవంత్ రెడ్డి నీ హామీలు అమలు చేయకుంటే ప్రజలే బొంద పెడుతారు. ఎల్లర్ఎస్ తో ఒక్కో ప్లాట్ పై లక్ష రూపాల చొప్పున ప్రభుత్వం గుంజెందుకు ప్రణాళిక లు చేసింది. ఎల్లర్ఎస్ వల్ల 25 లక్షల మందికి నష్టం జరుగుతది. ఉచింతంగానే ఎల్లారెస్ ను వర్తింపజేసేవరు పోరాటం ఆపేది లేదు. ఎల్లరెస్ ఉచితం గా అమలు చేయించుకుంటే సిఎం రేవంత్ రెడ్డి తో పాటు ఉత్తం కుమార్ రెడ్డి,సీతక్క,కోమటి రెడ్డి లు రాజీనామా చేయాలి. బి అర్ ఎస్ పార్టీ కార్యకర్తలను వేదిస్తున్న అధికారులకు పోలీసులకు మేము అధికారం లోకి రాగానే బుద్ది చెప్తాం. అక్రమ కేసులు పెడితే తగిన మూల్యం తప్పదు.

# దివ్యాంగులకు వైద్య పరీక్షలు



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 6**

మండల కేంద్రంలోని భవిత దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో ప్రతి వారము శారీరక నరాల బలహీనత తో బాధపడుతున్న పిల్లలకు డాక్టర్ సారిక వ్యాయామం చేశారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం తల్లిదండ్రులు వ్యాయామం చేయించాలని రిసోర్స్ టీచర్లు పెంటయ్య, సాయన్నలు తెలిపారు. ఈ పరీక్షలో మొత్తం ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారని వారు తెలిపారు.

# మూడు పువ్వులు ఆరు కాయలుగా రేషన్ దందా

నిద్ర, మత్తులో సంబంధిత అధికారులు



**బిచ్కుంద మార్చ్ 6 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో రేషన్ దందా జోరుగా సాగుతోంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో పేదలకు సరఫరా చేస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం అందించగా దళారులు మాత్రం వ్యాపారంగా మల్చుకుని సొమ్ము చేసుకుంటున్నారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియాన్ని కొనుగోలు చేసిన దళారులు బిచ్కుందను కొందరు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ఈ దందాను నియంత్రించడానికి సివిల్ సప్లయ్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సివిల్ పోలీస్, అధికారులు అక్రమ దందాను అడ్డుకున్నప్పటికి ఈ దందా మాత్రం ఆగడం లేదు. రేషన్ బియ్యం అక్రమ బిచ్కుంద మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. బిచ్కుంద మండలంలో ప్రతి రోజు ఉదయం తిరుగుతూ పేదల వద్ద రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. పేదలు కూడా డబ్బులకు ఆశపడి బియ్యాన్ని అమ్ముకుంటున్నారు.

**నామమాత్రంగా అధికారుల తనిఖీలు**

ప్రజా పంపిణీ వ్యవస్థ పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని డీలర్ల ద్వారా పక్కదారికి వెళ్లకుండా ప్రభుత్వం వేలి ముద్ర యంత్రాన్ని తీసుకొచ్చినప్పటికీ వారి దందాకు అధికారులు బ్రేక్ వేయలేక పోతున్నారు. వినియోగదారులు వేలిముద్ర ద్వారా తీసుకున్న రేషన్ బియ్యాన్ని రేషన్ వ్యవస్థతో సంబంధం ఉన్న వ్యక్తులే కొనుగోలు చేయడం ఆ తర్వాత దళారులకు, వ్యాపారులకు నేరుగా ఎక్కువ ధరకు అమ్మకాలు చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖాధికారులు మాత్రం తూతుమంత్రంగా షాపులను తనిఖీలు చేస్తున్నారు.

**పలువురి అండదండలు**

కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని ఆటోలు,ఇతర వాహనాల ద్వారా జిల్లా సరిహద్దులు దాటించి పక్క రాష్ట్రాలైన మహారాష్ట్రలకు తరలిస్తున్నారని సమాచారం. అక్రమ దందా దళారులకు వ్యాపారులకు కొందరు సంఘంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. బియ్యం దందా చేసే వాళ్లు ఎక్కడెక్కడ ఉంటారో వివరాలు తెలిసినప్పటికీ కొందరు అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు గురుతర బాధ్యత తమదైన శైలిలో పాఠాలు

– ఘనంగా స్వయంపరిపాలన వేడుకలు – ఆకట్టుకున్న చిన్నారుల విద్యాబోధన




**నాగిరెడ్డిపేట మార్చి 06(ప్రజా జ్యోతి)** మండలంలోని వాడి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు ప్రధాన ఉపాధ్యాయులుగా రాకేష్,పిటిగా వంశీధర్, ఉపాధ్యాయులుగా అరవింద్, శ్రీనాథ్, రోహిత్, యాదగిరి, అశ్విత్, విశాల్, నందిని, బావని, రాజేష్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో రాయిని వజ్రంగా మార్చగలిగే శక్తి ఉన్న ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడే ఈ రోజు విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ ఉపాధ్యాయుడి గొప్పదనం గుర్తించి నిజ జీవితంలో ఉపాధ్యాయుల పాత్రను విద్యార్థులు గమనించి సమసమాజ స్థాపన జరిగేది కేవలం ఉపాధ్యాయుల మార్గదర్శనంలోనే అంటూ ఉపాధ్యాయ లోకానికి ఎప్పుడు రుణపడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు శ్వేత, స్రవంతి, రమణి, సరళ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ మెదక్ జిల్లా కలెక్టర్ గా ప్రభుత్వంచే నియమించబడిన రాహుల్ రాజ్ బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో మెదక్ జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో సి. టి. సి పై సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు రమేష్, ఆర్డీవో రమాదేవి, కలెక్టర్ కార్యాలయ ఏవో ఎండి యూనిఫ్ డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈవో ఎల్లయ్య,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ ఈ నరసింహులు, ఏడి మైన్స్ జయరాజ్ ఇతర శాఖల అధికారులు లు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి, ప్రజా పాలన కార్యక్రమం అమలుతీరు, ధరణి, జిల్లాలో తాగునీటి సమస్య, ఏడుపాయల జాతర నిర్వహణ విధానం వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, భూసేకరణ, ప్రజావాణి కార్యక్రమం, తదితర అంశాలపై చర్చించారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్

- ఎమ్మెల్యే కె.మాణిక్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**జహీరాబాద్, మార్చ్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణములో ఐబీ గెస్ట్ హౌస్ వద్ద నిరసన కార్యక్రమం అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్డీవో కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎల్ఆర్ఎస్ పేదలకు గుదిబండగా మారిందని గతంలో కాంగ్రెస్ నాయకులు విమర్శించారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ నాయకులు ఎల్ఆర్ఎస్ ప్రవేశపెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత రైతుబంధు, రైతు రుణమాఫీ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టకుండా నామమాత్రంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ మున్సిపల్ చైర్మన్ మాంకల్ సుభాష్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, మాజీ న్యాలకల్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్ లు నామ రవికిరణ్, రాములు నేత, బండి మోహన్, మోతీరాం, అబ్దుల్లా, ఝాంగీర్, నారాయణ రెడ్డి, రంగ అరుణ్, మాజీ సర్పంచ్ లు రవికిరణ్, సురేష్, విజయ్, శేకర్ రెడ్డి, మల్ రెడ్డి, అమీర్, కిషన్,ఎంపిటిసిలు ఇస్మాయిల్, బస్వరాజ్, యువ నాయకులు మిథున్ రాజ్, నాయకులు, అక్బరుద్దీన్, హాశం, కలీం, శివప్ప, మొహమ్మద్ అలి, గణేష్, హిర్ రాథోడ్, హంజా, అక్రమ్, తులసి దాస్, జనార్థన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జీర్లపల్లి, శివరాజ్, వెంకట్, జాకీర్, చిన్న పటేల్, అశోక్ రెడ్డి, అలి, శేకర్, నర్సింహ రెడ్డి, ఇబ్రహీం, వహీద్, ఆనంద్, జావీద్, కషినత్, విజయ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మేదపల్లిలో స్వయంపాలన దినోత్సవం వేడుక

- విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను గౌరవించాలి
- ప్రధానోపాధ్యాయుడు బాల్ శెట్టి



**ఝరాసంగం, మార్చ్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల్ మేదపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు బాల్ శెట్టి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యతో పాటు తల్లి దండ్రులను, గురువులను గౌరవించడం సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయేషా ఫర్హాత్, నిర్మల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ఎస్ఐ : నరేష్

**జహీరాబాద్, మార్చ్ 06( ప్రజా జ్యోతి న్యూస్)** మొగుడంపల్లీ మండల కేంద్రములో బుధవారం కమాన్ వద్ద చిరాగ్ పల్లీ ఎస్సై నరేష్, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేసి,పెండింగ్ చలాన్లపై వాహన దారులకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... వాహన దారులు ఆర్.సి, పొల్యూషన్, ఇన్సూరెన్స్, సీట్ బెల్ట్, హెల్మెట్‌తో పాటు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించని వాహన దారుల పై చలాన్లతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ముఖ్యంగా లారీలు, టిప్పర్లు ఓవర్ లోడ్ తో రవాణా చేయడం వల్ల రోడ్లు పూర్తిగా గుంతలుగా ఏర్పడి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తుందని అలాంటి వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రథయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి

- రథయాత్రని విజయవంతం చేయండి అవధూత గిరి
- గ్రామ గ్రామాన విశ్వ మానవ ధర్మ ప్రచారం



**జహీరాబాద్, మార్చ్ 06( ప్రజా జ్యోతి న్యూస )** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న ఝరాసంగం మండలం పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి మహ రాజ్ ఆశ్రమం వ్యవస్థాక పీఠాధి పతులైన దత్తగిరి మహారాజ్ 45 వ వార్షిక అమరథితి సందర్భంగా ఈ నెల 20 వ తేదీ నుంచి 27 తేదీ వరకు బేల్లాపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం నుంచి బర్దిపూర్ ఆశ్రమం వరకు కొనసాగే రథయాత్ర (పాదయాత్ర పల్లకి సేవ) కరపత్రాన్ని బుధవారం హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. ఏడు రోజుల పాటు కొనసాగే రథ యాత్ర పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అవధూత గిరి పేర్కొన్నారు. గ్రామ గ్రామాన విశ్వమాన ఆధ్యాత్మిక సభలు, భజన సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## ప్రజలకు దాహార్తిని తీరుస్తున్న తాజా మాజీ ఉప సర్పంచ్



**మనోహరాబాద్, మార్చ్ 06 ( ప్రజా జ్యోతి )** మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి అరకురగా తాగునీరు సరఫరా కావడంతో పూర్తిస్థాయిలో ప్రజలకు అందకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన తాజా మాజీ ఉపసర్పంచ్ స్పందించి తన వ్యవసాయ పొలంలో ఉన్న బోరు భావిద్వారా వేసవికాలంలో పూర్తిస్థాయిలో గ్రామ ప్రజలకు తాగునీరు అందించడానికి ముందుకు వచ్చి తాగునీరు సరఫరా ప్రారంభించారు. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామపంచాయతీలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా అవుతుంది. ఈ నీరు గ్రామస్తులకు పూర్తిస్థాయిలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన తాజా మాజీ ఉపసర్పంచ్ నూకల వెంకటేష్ యాదవ్ తన పొలంలో ఉన్న బోరుబావి ద్వారా ఉచితంగా తాగునీరు సరఫరా చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో పంచాయతీ కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ పొలంలో ఉన్న బోరుబావి నుండి గ్రామపంచాయతీ నిధులతో గ్రామంలో ఉన్న నీటిసంపు వరకు పైప్ న్ ఏర్పాటు చేశారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారించడానికి వేసవి కాలం పూర్తయ్యే వరకు ఉచితంగా నీటిని సరఫరా చేస్తానని మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్ ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో రెండు రోజుల నుండి తన బోరుబావి నుండి నీటి సరఫరా చేయడంతో గ్రామంలోని ప్రతి ఇంటికి పూర్తిస్థాయిలో నీరు సరఫరా కావడంతో ప్రజలంతా మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్ ను అభినందిస్తున్నారు.

## మున్సిపల్‌లో విలీలమైన ప్రాంతాల సమస్యలు వెంటనే తీర్చాలి

- నవనిర్మాణ ప్రజా సమితి నాయకుల డిమాండ్
- మున్సిపల్ లో ప్రాంతాలు విలీలమై ఆరు సంవత్సరాలు గడుస్తున్న ఎలాంటి రికార్డు ఉండకపోవడం చర్చనీయం
- ఇళ్ల స్థలాలకు ఎలాంటి ఆధారం లేకుండా మున్సిపాల్ టాక్స్ రాక పోవడంతో ప్రభుత్వ ఆద్యానికి గండి కొడుతున్న అధికారులు
- మున్సిపల్ కమిషనర్ తో చర్చించిన ఎలాంటి పరిష్కారం వైపు చాలా బాధాకరం




**జహీరాబాద్, మార్చ్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణములో మున్సిపల్ పరిధిలో నాలుగు గ్రామాలు ఆరు సంవత్సరాల క్రితం విలీలమైన విషయం తెలిసిందే మున్సిపల్ లో ఆరు గ్రామాలు విలీలమై ఆరు సంవత్సరాలు గడిచిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విలీలమైన ప్రాంతంలో ఉన్న వాసులకు రోజు రోజుగా పెరుగుతున్న సమస్యలు వారి నివాసం ఉంటున్న ఇండ్లకు ఎలాంటి ఆధారాలు లేక ఎంతోమంది ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇట్టి విషయం పై నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు నూతన వచ్చిన మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కరించాలి అంటూ అనేక వినతి పత్రాలు ధర్నాలు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా ఉంది అని పేర్కొన్నారు. ఈ విషయం ఇలాగ ఉంటే విలీలమైన ప్రాంతంలో హోతి (కే ) గ్రామం కేసు ఉండడం వల్ల పెండింగ్ ఉంది మిగులుత మూడు గ్రామాలలో సుమారు 12 నుంచి 15 వేల ఇల్లు ఉన్నాయి వాటి ఎలాంటి రికార్డ్స్ అటు మున్సిపల్ కార్యాలయంలో ఇటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉండక పోవడం చర్చనీయం విలీలమైన ప్రాంతం పై శ్రద్ధ తీసుకొని మున్సిపల్ కార్యాలయం సిబ్బంది వాళ్లకు కావాల్సిన పత్రాలు ఇచ్చి ఉంటే ఈరోజు జహీరాబాద్ మున్సిపాలిటీకి ఆదాయం పెరిగేది కానీ ఎన్నిసార్లు చెప్పినా ఎలాంటి చర్యలు ఉండక పోవడం నిమ్మకు నీరేసినట్టు అధికారులు పవర్ ఇస్తున్న పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలానే కొనసాగితే రానున్న రోజులలో ఆ గ్రామాలకు సంబంధించిన ప్రజలు మాకు మునిసిపాలిటీలో ఉండడం ఇష్టం లేదు అని న్యాయస్థానాలకు పోయే రోజులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కావున దీని పై సంబంధించిన అధికారులు పూర్తి స్థాయిలో విచారించి సంబంధించిన పత్రాలు వాళ్లకు ఇవ్వగలరు అని నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పేదరికం జయించి ఉద్యోగం సాధించి



-గురుకుల ఉపాధ్యాయులుగా మండల యువకులు

**రాయపోల్ దౌల్తాబాద్ మార్చి6 (ప్రజా జ్యోతి) :** కాలాన్ని ఆయుధంగా మార్చుకొని లక్ష్య సాధనలో విజయ తీరాలకు చేరారు. వారి పట్టుదల ముందు పేదరికం తలవంచక తప్ప లేదు. వారి దృఢ సంకల్పం , అలుపెరుగని శ్రమ విజయం ముంగిట నిలిచేలా చేసాయి. మారుమూల ప్రాంతం నుంచి గురుకుల ఉపాధ్యాయ నియామకాల్లో ఉద్యోగం సంపాదించి తమ సత్త చాటారు. దౌల్తాబాద్ మండలం మల్లేశం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజు తెలుగు (టీజీటీ ) ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యాడు. చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ప్రాథమిక విద్య శౌరిపూర్ లో పూర్తి చేయగా, తరువాత సిద్దిపేట ప్రభుత్వ పాఠశాల లో 10 వ తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ సిద్దిపేట లోనే పూర్తి చేసాడు. అనంతరం బి ఎడ్ నాగార్జున సాగర్ ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల లో, ఏం ఎ తెలుగు కాకతీయ యూనివర్సిటీ లో పూర్తి చేసాడు. గతంలో సాహిత్య రంగంలో సురువు అనే కవిత సంకలనం ప్రచురించాడు. కుటుంబ పోషణ కోసం ప్రముఖ దిన పత్రికలో జర్నలిస్ట్ గా పని చేసాడు. వివాహం అయ్యి ఇద్దరు పిల్లలు ఉన్న లక్ష్య సాధన కోసం రెండు సంవత్సరాలనుండి కుటుంబానికి దూరంగా ఉండి ప్రభుత్వ ఉద్యోగం కోసం సన్నద్ధం అయ్యాడు. ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయ ఫలితాలలో తెలుగు ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యాడు. ఎన్నో ఇబ్బందులు అదిగమించి అనుకున్న లక్ష్యన్ని సాధించిన చెన్న రాజుకు మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు అభినందనలు తెలిపి అభినందించారు.

**జేయల్ గా తిర్మలాపూర్ యువకుడు :**

దౌల్తాబాద్ మండల పరిధిలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన నిరుడి నరేష్ గురుకుల ఉద్యోగా నియామకాల్లో జూనియర్ లెక్చరర్ ఎంపిక అయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ 10 వ తరగతి వరకు తిర్మలాపూర్ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో, ఇంటర్ గజ్వేల్ ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేసాడు. డిగ్రీ సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో, పీజీ సైఫబాద్ సైన్స్ కళాశాలలో పూర్తి చేసాడు. ఇటీవల వెలువడిన గురుకుల నియామక ఫలితల్లో జూనియర్ లెక్చరర్ గా ఎంపిక అయ్యాడు. మెదక్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో అవుట్ సోర్సింగ్ బోధన ఉపాధ్యాయునిగా పని చేస్తూనే నరేష్ ఉద్యోగం సాధించడం విశేషం. కాగా నరేష్ ను గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.

## శంభు దేవాలయం ట్రస్ట్ చైర్మన్‌గా మంచాల శ్రీనివాస్



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** దుద్దెడ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్టు చైర్మన్ గా మంచాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బుధవారం ఆలయ ప్రాంగణంలోని ట్రస్టు కార్యాలయ భవనం నందు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో 2024-2026 కాలానికి నూతన పాలకమండలి ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా పెద్ది నరసయ్య వ్యవహరించి ఎన్నికలను సజావుగా జరిపించారు. అధ్యక్షునిగా మంచాల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా పెద్దంకుల శ్రీనివాస్ , కోశాధికారిగా వడ్లకొండ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అనంతుల నరేందర్, పబ్బోజు శ్రీనివాస్ చారి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా నర్ర దేశాయిరెడ్డి, నూనె కుమార్ యాదవ్, పెద్ది కుమారస్వామిలు ఎన్నికయ్యారు. సహాయ కోశాధికారిగా మంచాల చిన్న శ్రీనివాస్ నియమితులయ్యారు. సలహాదారులుగా మంచాల కృష్ణమూర్తి, గోనె శ్రీనివాస్, బూర్గుల వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. దివంగత మాజీ చైర్మన్ గొల్లపల్లి రామచంద్ర మూర్తి శర్మ మార్గదర్శనంలో ఆలయ అభివృద్ధికి పాటుపడతామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి మరిన్ని మంచి నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగుతామన్నారు. వచ్చే వార్షిక బ్రహ్మోత్సవాల లోపు టేకు కర్రతో రథం నిర్మించడానికి తొలి తీర్మానం చేపట్టారు. ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరెపల్లి మహాదేవగౌడ్, అమిరిశెట్టి వెంకటేశం, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి పండాల్ ప్రశ్నిస్తే గానీ నియోజకవర్గం ప్రజలకు సహాయం చేయరా

- బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్



**జహీరాబాద్, మార్చ్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )** జ్యోతి పండాల్ ప్రశ్నిస్తే గానీ నియోజకవర్గ ప్రజలకు సహాయం చేయ రా అని ప్రశ్నించారు. జ్యోతి పండాల్ సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ప్రశ్నిస్తూ పేపర్ స్టేట్మెంట్ తో పాటు ఎమ్మెల్యే గారి ఆడియో రికార్డింగ్ అన్ని వాట్సప్ గ్రూప్స్ లో వైరల్ చేసిన తర్వాత ఎమ్మెల్యే హుటాహుటిన ఏక్సిడెంట్ అయి న కుటుంభానికి 4 లక్షల రూపాయిల ఆర్థిక సహాయం అందజేశారు. అంటే మీ సొంతగా సహాయం చేయాలని ఆలోచన ఎందుకు రాలేదు అని ప్రశ్నించారు అంటే మీ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలని మీలో చిత్త శుద్ధి కనిపించడం లేదు. ఆ అబ్బాయి మీకు తోచినంత సహాయం చేయమన్నాడు కానీ 15 లక్షలు ఇవ్వమని అనలేదు. 4 లక్షల రూపాయలు మీరు నేను ప్రశ్నించక ముందు ఇచ్చి ఉంటే మీ విలువ ఇంకా పెరిగి ఉండేది సార్. అలాగే బీఆర్ఎస్ లీడర్స్, కార్యకర్తలు మీడియా వాళ్లకి ఫోన్ చేసి కొంచం చూసి రాయు అన్న అని అంటున్నారు అంట. మీడియా వాలు వాస్తవాలు రాస్తున్నారు మీ ఉచిత సలహాలను అడగటం లేదు. కావున మీడియా వాలనీ ఇబ్బంది పెట్టకండి. మీరు మీ ఎమ్మెల్యే నీ సపోర్ట్ చేస్తున్నారు. కానీ మంచి కి సపోర్ట్ చేయండి ఇలాంటి వాటికి కాదు. ఎందుకంటే మీకు కూడా ఇలాంటి పరిస్తి వేస్తే మీ ఎమ్మెల్యే మీకు సహాయం చేయకపోతే అప్పుడు తెలుస్తుంది ఆ బాధ ఏంటో అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు.

## అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడు అభివృద్ధికి నోచుకోవా మంత్రిగారు



**అల్లాదుర్గం మార్చ్ 06 (ప్రజాజ్యోతి):** నియోజకవర్గంలోని అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడు మండలాలు అభివృద్ధికి ఎందు కు నోచుకోవని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్య క్షులు బ్రహ్మం ప్రశ్నించారు. సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చెందని మండలాలకు నిధులు కేటాయించకుండా పాలకులు అన్యాయం చేస్తున్నా రని, అదే అందోల్, నర్సాపూర్,హాత్నూర మండలాలకు మం త్రిగారు138 కోట్లతో అభివృద్ధి చేయడం బాగానే ఉన్నా, తమ మండలాలు ఏమీ అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లాదుర్గం నేషనల్ హైవే నుండి వెంకట్రావు పేట్, టేక్మాల్ నుండి తంపులూరు. వయా అల్లాదుర్గం వరకు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చితే రెండు మండలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. 100 పడకల ఆసుపత్రి అల్లాదుర్గం కు ఇవ్వాలని కోరుతున్న కనీసం 50 పడకలు కూడా ఇవ్వకపోవడం ఇక్కడ ప్రజల అన్యాయానికి గురవుతున్నారని మీకు ఓటు వేయలేదా ఇదేనా న్యాయమని ప్రశ్నించారు. ఎందుకు ఈ మండలాలకు అభివృద్ధి మంత్రం పారడం లేదని, బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ కళాశాల, సబ్ డివిజన్, కోర్టు మంజూరు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు వివక్ష జరుగుతుందని, ఇప్పటికైనా మంత్రిగారు ఈ మండలాలను అభివృద్ధి చేసి మండలాల ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

## 19 లక్షల రూపాయలకు కొబ్బరికాయల దుకాణం కైవసం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 6** మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద కొబ్బరికాయలు7 మార్చి 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు విక్రయించుటకు గాను ఆలయంఈవో మోహన్ రెడ్డి చైర్మన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున వేలం పాట వేశారు 5 లక్షల రూపాయలు ధరావత్‌గా కమిటీ నిర్ణయించడంతో నలుగురు పాతదారులు వేలం పాటలో పాల్గొనగా 19 లక్షల రూపాయలకు బండ ప్రవీణ్ గౌడ్, అత్యధికంగా వేలంపాట పాడి కొబ్బరికాయల దుకాణమును కైవసం చేసుకున్నాడు ఈ రూపాయలు అమ్మవారి ఖాతాలో జమ చేసి ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుందని ఈవో మోహన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండ సాయ గౌడ్ సాయిలు ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి శేఖర్ ఆలయ కమిటీ మాజీ సభ్యులు సిబ్బంది వెంకటరెడ్డి గ్రామ చిన్నలు పెద్దలు పాల్గొన్నారు

## సంతోష్ రెడ్డి దశదినకర్మలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**కౌడిపల్లి ప్రజాజ్యోతి మార్చి 6.** కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి కుమారుడు కీర్తిశేషులు సంతోష్ రెడ్డి దశదినకర్మ బుధవారం స్వగృహం కౌడిపల్లి లో నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాజకీయ ప్రముఖులు దశదినకర్మలో పాల్గొని సంతోష్ రెడ్డికి ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి వెంట ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ మన్సూర్, పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, మండల కో ఆప్షన్ మహమ్మద్ హైమద్, మాజీ సి డి సి చైర్మన్ దుర్గారెడ్డి, నాయకులు నవీన్ రావు, బాబు నాయక్,రాజీ రెడ్డి, నియోజకవర్గ స్థాయి రాజకీయ ప్రముఖులు, మండల సర్పంచులు, బంధువులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.



## ఎలాంటి చార్జీలు లేకుండా ప్లాట్ల క్రమభద్దీకరణ చేయాలి

**- ప్రజలను దోచుకునే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి మారాలి**
**- వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 06( ప్రజా జ్యోతి): ఎల్ ఆర్ఎస్ పేరుతో ప్రజలనుంచి వేల కోట్ల దోచుకునే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి మారాలని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ



ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్ ఆర్ఎస్ పేరుతో ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ఎలాంటి చార్జీలు లేకుండా ప్లాట్ల క్రమభద్దీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ టిఆర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ గతంలో ఎల్ ఆర్ఎస్ వద్దు భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాట తప్పి ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుంటుందన్నారు. ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ అప్పట్లో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి రాగానే ఎందుకు స్పందించరు అని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ వల్ల లక్షల మంది పైన భారం పడనుందని తెలియజేస్తూ, ఎలాంటి చార్జీలు లేకుండా ప్లాట్ల క్రమభద్దీకరణ చేయాలని డిమాండ్ చేసారు.
అనంతరం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కు వెళ్లి అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లీడ్ ఇంగ్లీష్ కాన్ఫరెన్స్ జరుపుకున్న నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్

కోడంగల్ ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి న్యూస్ : బుధవారం ఘనంగా లీడ్ ఇంగ్లీష్ కాన్ఫరెన్స్ జరుపుకున్న నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు. నవీన ఆదర్శ ప్లే అండ్ హైస్కూల్ లో లీడ్ ఇంగ్లీష్ స్టూడెంట్స్ కాన్ఫరెన్స్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు ముఖ్య అతిథులుగా విచ్చేసి




తిలకించారు. విద్యార్థులు వివిధ రకాల. ఇంగ్లీష్ ,సైన్స్, గణిత, పరికరాలు ,చాట్స్ ప్రాజెక్ట్స్.,తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు చాలా చక్కగా ఇంగ్లీష్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ గ్రామర్ , వివిధ ఇంగ్లీష్ కవులు, కవిత్రీల జీవిత చరిత్ర చక్కగా వివరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ ఫౌండర్ డి. వెంకటయ్య ముదిరాజ్ రిటైర్డ్ టీచర్ , తరాస్పాండెంట్ లక్ష్మి వెంకటయ్య ముదిరాజ్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డివీ. నరేష్ రాజ్ , స్కూల్ వైస్ ప్రిన్సిపల్ సంతోష , విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల మార్చి 12 చేవెళ్ల నియోజకవర్గం లో ఎమ్మార్పీఎస్ సమావేశం

సమావేశానికి హాజరుకానున్న మందకృష్ణ మాదిగ.

నవాబుపేట్ మార్చి 6( ప్రజా జ్యోతి ):- నవాబుపేట్ మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని



ఏర్పాటు చేసిన వికారాబాద్ జిల్లా ఎంఎస్పి కో కన్వీనర్ జి రవికుమార్ మాదిగ మాట్లాడుతూ, ఈనెల మార్చి 12న చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి నవాబుపేట్ మండలం నుండి వికారాబాద్ మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో నవబుపేట్ మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిహెచ్ కిష్టయ్య మాదిగ నరసింహులు మాదిగ సుధాకర్ మాదిగ రామ్ చందర్ మాదిగ నాగేష్ మాదిగ చంద్రయ్య మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జీవన్గి శ్రీ మాధవ లింగేశ్వర జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందించిన గ్రామ పెద్దలు

బషీరాబాద్ మార్చి 06 ప్రజా జ్యోతి: బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో ఈనెల 07 నుండి 10వ తారీకు వరకు శ్రీ మాధవ లింగేశ్వర జాతర ఉత్సవాల నిర్వహించడం జరుగుతుంది కాబట్టి జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం రోజు తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ , తాండూర్ టౌన్ సీఐ సంతోష్ కుమార్, బషీరాబాద్ తాసిల్దార్ వెంకటేశం బషీరాబాద్ ఎస్ఐ రమేష్ కుమార్, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ షేర్ ఖాన్ , విజయ్ కుమారి,బషీరాబాద్ మండలం, పత్రిక విలేకరులకు, శాంతు, హరికి, జీవన్గి గ్రామ




పెద్దలు మాణిక్ రెడ్డి, మునీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, వీరారెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, హంపి రెడ్డి, భీమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శరణప్ప ,ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.

## ప్రజలపై ఎల్ఆర్ఎస్ భారం తీసివేయాలి

-మాయ మాటలతో ప్రజలను మభ్య పెట్టారు
- తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

తాండూర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి: ప్రజలపై భారంగా మారిన ఎల్ఆర్ఎస్ విధానం వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలంటూ తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్




రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని బస్టాండ్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధికంగా తాండూరు మునిసిపాలిటీ పరిధిలో సుమారు 13 వేల 197 మంది ప్రజలు దరఖాస్తులు చేసారని చెప్పారు.అదేవిదంగా తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా 5 వేల మేరకు దరఖాస్తులు చేసారని గుర్తు చేశారు. 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ విధానం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమల్లోకి తెస్తే అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే ఎల్ఆర్ఎస్ ను రద్దు చేస్తామని మాట మార్చారన్నారు.ప్రజలను దోపిడీ చేసేందుకే ఎల్ఆర్ఎస్ తీసుకవచ్చారని విమర్శించారు.
రూ.20 వేల కోట్ల మేరకు ప్రజల నుండి దోచుకునేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ప్రజలకు ఉచితంగానే (ఎల్ఆర్ఎస్) ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (లేఅవుట్ లేని ప్లాట్ల క్రమబద్ధీకరణ ) చేసేవరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలు హామీలు చేసి ప్రజలను మభ్యపెట్టానన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీల్లోని 420 హామీలు నేరవేర్చేవరకు పోరాటం చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంబడి కాంగ్రెస్ అసలు రంగును ప్రజలు గుర్తిస్తున్నారని హెచ్చరించారు. తదుపరి బిఆర్ఎస్ నాయకులతో కలిసి తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్ కు ఎల్ఆర్ఎస్ ను రద్దుచేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప, కౌన్సిలర్లు సంగీత ఠాగూర్, శోభారాణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీణా, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, రవీందర్ రెడ్డి, జి రాకేష్ గౌడ్, గౌతాపూర్ ఎంపిటిసి సాయి రెడ్డి, ప్రశాంత్ గౌడ్, రాజు రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కోరికలు తీర్చే జీవన్గి కొంగు బంగారం 38వ శ్రీ మాదేవ లింగేశ్వర దేవస్థాన ఉత్సవాలు

**బినేటి నుంచి జీవన్గి శ్రీ మహా దేవాలింగేశ్వర జాతర**
**బికలర్ఫుల్ రంగులతో లైటింగ్స్ తో ముస్తాబైన దేవాలయం**
**బిఆకర్షనీయమైన కుస్తీ పోటీలు**
**-భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ వారు**

బషీరాబాద్ మార్చి 06 ప్రజా జ్యోతి
పరమశివుడు తన భక్తులను అనుగ్రహించడానికి ముక్తి మార్గంలోనడిపించడానికి ఇచ్చినా అవకాశమే మహాశివరాత్రి జీవన్గి కాగ్నా నది ఒడ్డున వెలసిన కోరుకున్న కోరికలు తీర్చే కొంగుబంగారమైనటువంటి శ్రీ మహాదేవలింగేశ్వర జాతర ఉత్సవాలు, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి, నీళ్లపల్లి దక్షిణ కాశీగా పేరుగాంచిన ఏకంబి రామలింగేశ్వర దేవాలయంలో, నవాంద్గి సంగమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినంన సందర్భంగా ఆలయాలు రంగులతో సుందరంగా కలర్ఫుల్ లైటింగ్స్ తో ఆకర్షణీయంగా తయారైనై వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆలయ కమిటీ వాళ్లు అన్ని ఏర్పాట్లు చేశారు, మహాశివరాత్రి పేరు గంచిన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహోత్సవాలు గురువారము నుండి ప్రారంభం కానున్నాయి నాలుగు రోజులపాటు మహా వేడుకలు స్థానిక ప్రజలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి వేల మంది భక్తులు తరలి రావడంతో అందుకు ఆలయ కమిటీ తగిన ఏర్పాటు చేయడం జరిగింది.

**జీవన్గిలో జాతర ఉత్సవాల కార్యక్రమాలు**

7వ తారీకున గురువారం రోజు నవగ్రహ పూజ, నవగ్రహ హెూమం, మంటప దేవత పూజ, వెండి పల్లకి సేవ 8వ తారీకున శుక్రవారం రోజు ఏకాదశి రుద్రాభిషేకం, శివ పూరణ కథ కాలక్షేపం, తెల్లవారుజామున 5 గంటలకు శివ భక్తులచే శివచార్యులచే, అగ్నిగుండం మహెూత్సవం, 9వ తారీకు శనివారం రోజు మధ్యాహ్నం 3:15 నిమిషాలకు శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవం తదుపరి స్వామివార్ల రథోత్సవం (తేరు) ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం



10వ తారీకు ఆదివారం రోజు కుస్తీ పట్ల -ఆట, ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలిపారు, మరియు తాండూర్ ఆర్టీసీ డిపో నుండి జీవన్గి జాతరకు నాలుగు రోజులు జరిగే ఉత్సవాల సందర్భంగా ప్రతి గంటకు స్పెషల్ బస్సులు కలవు.

**జీవన్గి జాతర ఉత్సవాల్లో కుస్తీ పోటీలు ప్రత్యేకత**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గిలో మహాశివరాత్రి సందర్భంగా కుస్తీ పోటీలకు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతం వివిధ గ్రామాల నుండి కుస్తీ పైల్వాన్ వస్తూ ఉంటారు, ఈ కుస్తీ పోటీలకు ప్రత్యేకత ఉంది సుమారుగా 150 మందిపైగా కుస్తీ వీరులు పాల్గొంటారు. ఫైనల్ గెల్పొందిన వారికి ఆలయ కమిటీ వారు తగిన పారితోషకం బహుమతి ప్రధానం చేస్తారు.

## ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ పార్టీ రెండు నాలుకల ధోరణి
-మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

పరిగి, మార్చి 06: (ప్రజా జ్యోతి) మధ్యతరగతి ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం భారం వేసి ఎల్ఆర్ఎస్ ద్వారా 20 వేల కోట్ల ప్రజల సొమ్ము దోచుకునే



విధంగా ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయడం సరి కాదని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి బస్ స్టాండ్ ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కు ఫీజులు వసూళ్ల చేయడం పై నిరసిస్తూ, అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితం చేస్తాం, అని దానిపైన డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క కూడా ప్రస్తావించడం జరిగిందని అన్నారు. ప్రజలను మోసం చేసే హామీలు ఇవ్వడం సరి కాదని, ప్రజలకు ఎల్ఆర్ఎస్ ను వెంటనే ఉచితంగా అమలు చేయాలని ప్రభుత్వానికి మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు. పరిగి ప్రాతంలోన ఎల్ఆర్ఎస్ కొరకు నాలుగు వేల దరఖాస్తులు వచ్చాయని, వారందరికి న్యాయం కొరకు, పరిగి ప్రాంత ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందు ఉండి ప్రజల సమస్యల పైన పోరాడతానని మహేష్ రెడ్డి తెలియజేశారు. కార్యకర్తలు, నాయకులు అభిమానులు, అధైర్య పడొద్దు, మిమ్మల్ని కంటికి రెప్పల కాపాడుకుంటానని, ఎల్లప్పుడూ మీ వెంటే నేనూ ఉంటానవి కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, జెడ్పిటిసి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, ఎంపిపి అరవింద్ రావు పంతులు, ఏయంసి మాజీ చైర్మన్ అంతిగారి సురేందర్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీన్ కుమార్ రెడ్డి, పరిగి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, ఎదిరే కృష్ణ, రవికుమార్, కిరణ్, మౌలానా, టి.వెంకటేష్, బొంబాయి నాగేశ్వర్, పరిగి మాజీ ఉప సర్పంచ్ అబ్దుల్ బషీర్, బలాల, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయకులు అభిమానులు తదితరుల పాల్గోన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రజల పాలిట శాపం: జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,మార్చ్ 06(ప్రజాజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నాను శుద్ధి చేసే విధంగా పసుపు నీళ్లతో శుద్ధి చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్




వి.జగదీశ్వర్ గౌడ్,ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విజయ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ బోరాబండ కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్,కాంగ్రెస్ పార్టీ జి.హెచ్.ఎమ్.సి ఫ్లోర్ లీడర్ రాజశేఖర రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి అనంతరం పసుపునీళ్ళతో కడిగి ముగుళ్లు వేసిన మహిళ కార్పొరేటర్లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే విధంగా 2007లో తీసుకువచ్చిన జి.ఓ వల్ల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 50 వేల అప్లికేషన్లు ఉన్నాయని,2015లో నూతన తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు లక్ష యాభై వేల అప్లికేషన్లు ఉన్నాయని,2020 లో 25లక్షల అప్లికేషన్లను వచ్చిన వాటిని పరిష్కరించకుండా పెండింగులో పెట్టి బుధవారం ప్రజలను తప్పుదోవ పాటించేవిధంగా ధర్నాలు చేయడం దయ్యాలు నీతులు వల్లించినట్లు ఉందని అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజలకు తెలియచేసే విధంగా వాటిని ప్రక్షాళన దిశగా మా కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ శాఖమంత్రి.దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ స్వాముల పడిపూజ

అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన యువనేత చించోడు అభిమన్యు రెడ్డి

రాజాపూర్ మార్చి 06(ప్రజాజ్యోతి): రాజాపూర్ మండలంలోని దోండ్లపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన శివ స్వాముల పడిపూజ వైభవంగా కొనసాగింది. పలువురు శివ గురుస్వాములు, శివ స్వాములు ఆయా గ్రామాల భక్తులు ఈ పడి పూజలో పాల్గొని పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పడిపూజ మహెూత్సవాన్ని పురస్కరించుకొని



భారత రాష్ట్ర సమితి యంగ్ డైనమిక్ లీడర్ చించోడు అభిమన్యు రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. అన్నదానం ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన అభిమన్యు రెడ్డికి ఈ సందర్భంగా శివ స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభిమన్యు యువసేన సభ్యులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దోండ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ లు కృష్ణయ్య, శ్రీనివాసులు, మరియు శ్రీధర్, సత్య నారాయణ లింగం,చేనయ్య, నరేష్ రాములు, ఆంజనేయులు,మైబు రవీందర్, శశిధర్, వంశికృష్ణగౌడ్, సురేష్, శ్రీనివాసులు,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**పాలమూరుకు బయలుదేరిన షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**సీఎం రేవంత్ రెడ్డి సభకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డి..**
**పాలమూరుకు కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**

కొత్తూరు మర్చి 06 (ప్రజా జ్యోతి) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేటి సాయంత్రం పాలమూరుకు రానున్న నేపథ్యంలో.. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బహిరంగసభ నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభను పెద్ద ఎత్తున ప్రజలు జయప్రదం చేసి పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డిలు అన్నారు. పాలమూరు సభకు నియోజక వర్గంలోని పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాలమూరు సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పది ఏళ్ళుగా ప్రజలు సరైన ప్రజారంజక పాలన అందక ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను కళ్లారా చూసిన సీఎం రేవంత్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించి అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని సంక్షేమాలు అమలు చేయాలనీ ప్రజల పరిస్థితిలకు అనుగుణంగా 6 గ్యారంటీలను ప్రవేశపెట్టి అందులో నాలుగు గారెంటీలు పూర్తి చేయడం జరుగుతుందని, మరికొద్ది రోజుల్లో ఆరు గ్యారెంటిలు కూడా పూర్తి చేస్తామని అన్నారు. పరిపాలనాపరంగా ఇబ్బందులు ఎదురవడం సహజమేనని వాటిని అధికమించి ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తమ ప్రియతమ నేత రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ యాత్రకు బాసటగా పాలమూరు జిల్లాలో కూడా కాంగ్రెస్ గళం వినిపిస్తుందని పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి న్యాయ యాత్ర నిర్వహించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అన్యాయాలు దుర్మార్గాలపై నిలదీసే దమ్ము ధైర్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని ఈ సందర్భంగా చెప్పారు. కేంద్రంలో దుర్మార్గమైన పాలనను అంతమొందించాలని వారు పిలుపునిచ్చారు.

## పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలి

చట్టాలను అమలు చేయని యాజమాన్యాల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి
ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు డిమాండ్

కొత్తూరు మార్చి 06 (ప్రజా జ్యోతి) షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను శ్రమదోపిడికి పాల్పడుతున్న పరిశ్రమల యాజమాన్యాల పైన కఠిన



చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు అధికారులను డిమాండ్ చేశాడు. బుధవారం నాడు షాద్నగర్ పట్టణంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం శ్రీను నందిగామ మండల నాయకుడు గడ్డం జంగయ్య కొత్తూరు మండల మాజీ ఏఐటియుసి కార్యదర్శి ఎండి షకిల్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్తూరు నుండి బూర్గుల ఎలికట్ట కొందుర్గు వరకు విస్తరించిన పరిశ్రమలలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి ఎలాంటి కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు సేఫ్టీ పరికరాలు ఇవ్వకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులు తీవ్రంగా గాయపడడం లేదా చనిపోవడం జరుగుతుందని సేఫ్టీ పరికరాలు ఇవ్వని పరిశ్రమల పైన ఫ్యాక్టరీ అధికారులు తనిఖీలు చేసే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు.. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు భవన నిర్మాణ కార్మికులు హమాలీ ట్రాన్స్ పోర్ట్ రంగంలో పనిచేస్తున్న లారీ ఆటో కార్మికుల సమస్యలు అపరిస్కృతంగా ఉన్నాయని వీరందరి సమస్యల పైన ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం గోవింద నాయక్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట జాతరకు వచ్చే భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీ.వెంకటేశ్వరరావు**

కీసర. మార్చి. 06(ప్రజా జ్యోతి) కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసరగుట్టకు విచ్చేసే భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( గ్రేటర్ హైదరాబాద్ జోన్) వి.వెంకటేశ్వర్లు అన్నారు. కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో కీసరగుట్టపై ఏర్పాటు చేసిన జాతర క్యాంప్‌ను వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఈసీఐఎల్, సికింద్రాబాద్, అమ్ముగూడా, వెంకటాపూర్, ఉప్పల్, ఘట్కేసర్ నుండి భక్తుల సౌకర్యార్థం 300లకు పైగా కీసరగుట్టకు బస్సులు నడపబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖాన్, డిప్యూటీ ఆర్.ఎం(ఓ)/ జీహెచ్‌జడ్ శ్రీనివాస్, డిప్యూటీ ఆర్ఎం(ఓ) సికింద్రాబాద్ భీమ్ రెడ్డి, డిపో మేనేజర్లు శ్రీనివాస్, కవిత ,రామ్మోహన్, భవభూతి, చంద్రకాంత్ ,సూపర్వైజర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



## నాణ్యమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం సంతోషకరం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి
- రుచికరమైన భోజనం అందిస్తున్న వర్కర్లకు నజరానా అందించిన కలెక్టర్
- జూలపల్లి అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -06:** పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం మధ్యాహ్న భోజనంలో అందించడం చాలా సంతోషకరమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూలపల్లి మండలంలోని కాచాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కిచెన్ గార్డెన్ ద్వారా సాగు అయ్యే కూరగాయలను ప్రతి రోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ద్వారా అందించి పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందించడం సంతోషకరమని, పాఠశాలలో సమర్థవంతంగా కిచెన్ గార్డెన్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రశంసించారు. పాఠశాలలోనే విద్యార్థుల తల్లులతో కలిసి జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతిరోజు విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్న మధ్యాహ్న భోజనం వర్కర్లను కలెక్టర్ అభినందిస్తూ నజరానా అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా పాఠశాలలోని విద్యార్థుల తల్లులకు నిర్వహించిన ఆటల పోటీలను కలెక్టర్ తిలకించి, విజేతలకు బహుమతులను అందజేశారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, ఇంటి వద్ద మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను సైతం పెంచాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి, మహిళా ఉపాధ్యాయురాలకు, ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలను, జూలపల్లి ఎంపిడిఓ, విద్యార్థుల తల్లులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, జూలపల్లి ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల రక్షణకోసం మహిళలు పోరాడాలి

- పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జ్యోతి



**గోదావరిఖని, మార్చి 6 (ప్రజా జ్యోతి)** మహిళలు తమ హక్కుల రక్షణ కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా హక్కుల పోరాట దినోత్సవం పురస్కరించుకొని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కే.జ్యోతి, సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ. కృష్ణ మాట్లాడుతూ మనవాద బ్రాహ్మణీయ మతోన్మాదం. మహిళల నిర్ణయాధికారాన్ని కాలరాసే పితృస్వామ్య భావజాలాన్ని బలోపేతం చేస్తున్న ప్రధాని మోడీ మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర భారతావనిలో మహిళలు సంపూర్ణమైన రాజకీయ ఆర్థిక స్వయం నిర్ణయాధికారాన్ని సాధించలేక పోయారని అన్నారు.దేశంలో మహిళా రైతులు పంటలు పండిస్తున్నారని, వారు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు లేక మహిళా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు.మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని, మహిళ హక్కుల రక్షణ కోసం నిలబడాలని, పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుడాలని వారు పిలుపునిచ్చారు.ఈ సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న కళా బృందం పాడిన పాటలు మహిళలను ఉత్తేజపరిచాయి.పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు ఈ. మంగ అధ్యక్షతన జరిగిన ఈ మహిళ సదస్సులో నాయకురాళ్లు డి. బుచ్చమ్మ, కే .అమృత, కవిత, శారద, కళ్యాణి, పద్మ, లింగంపల్లి పద్మ, బెక్కం శంకరమ్మ,ఈ దునూరి పుష్పలత, శివరంజని, పద్మ, ఎం శంకరమ్మ, అమృతమ్మ,రూపశ్రీ లతో పాటు ఐఎఫ్ టి యూ,సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య,ఎం దుర్గయ్య, బి బుచ్చయ్య పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -06:** ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం రైతుల ముంగిట అందిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైతు వేదిక వద్ద వర్చువల్ విధానంలో నిర్వహించిన రైతు నేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఒక రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిట అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. పంట వేసే సమయంలో రైతులకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష పరస్పర విషయ మార్పిడికి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థతో జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు రైతులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చించి, అవసరమైన సలహాలు అందిస్తారని, ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికలలో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశామని, దశలవారీగా ప్రతి రైతు వేదికలో ఈ వ్యవస్థ తీసుకొని వస్తామని సీఎం తెలిపారు. రైతుల పొలాలు దున్నడం నుంచి పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే వరకు ప్రతి దశలో రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు లాభసాటి ధరలు లభించేలా చూస్తుందని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, ఐకెపి సెంటర్ల ద్వారా పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ నేలలపై దాదాపు 26 రకాల పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని, వరి, పత్తి, మిర్చి వంటి పంటలకు పరిమితం కాకుండా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు వచ్చేలా అవసరమైన సహకారం అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొని వస్తుందని, కరువు, వరద వంటి పరిస్థితులలో పంట నష్టం జరగకుండా పంటల భీమా పథకం ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమం అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు సాగు చేసే ప్రతి దశలో తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సుద్దాల జడ్పిటిసి స్వరూప రాణి, కాల్వశ్రీరాంపూర్ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, కాట్నాపల్లి ఎంపిటిసి పొన్నాల అనిత, వ్యవసాయ శాఖ ఏ. ఈ. ఓ లు, ఏ. ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన పి నవీన్




**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 4 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి పట్టణ సిఐగా పి నవీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదులు అందించి తమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు ఎవరికి వారే పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ ఫిర్యాదులు ఇచ్చినట్లయితే ఆ ఫిర్యాదులకు న్యాయం చేకూరుస్తామని ఆయన అన్నారు. అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్థిక స్వాతంత్ర్యంతో అన్ని రంగాలలో మహిళాభివృద్ధి సాధ్యం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -06:** మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించినప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టి.ఎన్.జి. ఓస్. ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకునేందుకు గల కారణాలను, లింగ సమానత్వం , మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో మన హక్కులను పోరాడి సాధించుకోవాలని, గతంలో చేసిన పోరాటాల ఫలితంగా మహిళలకు నేడు చాలా రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. నేటికీ మనలో మహిళల పట్ల కొంత చిన్న చూపు ఉందని, దానిని పూర్తిస్థాయిలో తొలగించాలంటే ఇంటి వద్ద నుంచి ప్రారంభం కావాలని, మన ఇంట్లో ఉన్న పిల్లలను లింగ బేధం లేకుండా వారికి ఆసక్తి ఉన్నరంగాలలో ఎదిగేందుకు అవకాశం కల్పించాలని, మన పిల్లలను మనం సమానంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలను సైతం మగపిల్లలతో సమానంగా క్రీడలు ఆడే అవకాశం, సైన్యంలో చేరే అవకాశం, చదువుకునే అవకాశం కల్పించాలని, మన ఇంట్లో పిల్లలకు సమాన అవకాశాలు ఉండేలా వాతావరణం నెలకొల్పాలని కలెక్టర్ సూచించారు. మన చిన్నతనంలో మనం ఏ అంశాలు కోల్పోయామో అవి మన పిల్లలు కోల్పోకుండా చూడాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వాతంత్ర్యం సంపాదించినప్పుడే మిగిలిన రంగాలలో అభివృద్ధి చెందుతారని, ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటం చాలా కీలకమని, మన సంపాదన, మన ఖర్చులు, మన పెట్టుబడులపై మన నిర్ణయాలు తీసుకోవడం రావాలని, ఫైనాన్సియల్ మేనేజ్మెంట్ పై సైతం త్వరలో కలెక్టరేట్లో నిపుణులతో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు మహిళా సాధికారత సాధన దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్ర, సంబంధిత అంశాలను జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పర్వీన్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు బొంకురి శంకర్, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ,సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, సంబంధిత అధికారులు, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యూజే ఐజేయు నూతన అధ్యక్షుడుగా రాజశేఖర్

- ప్రధాన కార్యదర్శిగా నిమిషకవి రాజేష్



**మల్లాపూర్, మార్చి05,ప్రజాజ్యోతి** మల్లాపూర్ మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా గుగ్గిల్ల రాజశేఖర్, గెలుపొందగా ఉపాధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా నిమిషకవి రాజేశ్, సలహాదారుడు పెంబి మహేందర్, కోశాధికారి బద్దం శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి వాసం మధుకర్, ప్రచారకార్యదర్శి సింగిరెడ్డి అశోక్ లను ఐజేయు సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. వీరి ఎన్నికపట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## మహాశివరాత్రి మహోత్సవానికి విచ్చేయండి

- మంత్రి శ్రీధర్ బాబుకు ప్రభుత్వ విప్ 'ఆది' ఆహ్వానం



**వేములవాడ, మార్చి 6, (ప్రజాజ్యోతి):** ఈ నెల 8న జరిగే మహాశివరాత్రి జాతర పర్వదినానికి రావాల్సిందిగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ఆహ్వానించారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రిని కలిసిన ఆది శ్రీనివాస్, ఆహ్వాన పత్రికను అందజేశారు. వారితో పాటు ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు కూడా ఆది శ్రీనివాస్ ఆహ్వాన పత్రికలను అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ బ్రాహ్మణ గారు శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్ ఉన్నారు.

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన మెట్పల్లి కాంగ్రెస్ నాయకులు



**మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 6 ( ప్రజా జ్యోతి) :**మెట్ పల్లి పట్టణ పరిధిలోని ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు బుధవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో పాటు ఎమ్మెల్సీ జీవణ్ణరెడ్డి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారం శ్రీనివాస్ న్యాయవాది ఆఫీస్ లు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాక్టరీ పరిశీలించడానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున రైతన్నలకు సత్వర న్యాయం జరుగుతుందని వారు ఆశ భవాని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ మండల్ సర్వసభ్య సమావేశం




**జగిత్యాల రూరల్, మార్చి 6 (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండల్ ఎంపిడిఓ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు మంగలారపు మహేష్ అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత హాజరై వివిధ శాఖలపై జరిగిన సమీక్షను పరిశీలించారు. వివిధ శాఖలపై విస్తృతమైన చర్యలు చేపట్టిన అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల అధికారులు అంకిత భావంతో పని చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమాదేవి, ఎమ్మార్వో రామ్మోహన్, పాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి



**బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 6 (ప్రజాజ్యోతి):** సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేశామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని ఈవో వడ్లూరి అనూష తెలిపారు. గురువారం రోజున సాయంత్రం స్వామివారి కళ్యాణం, శుక్రవారం రోజున మహాశివరాత్రి జాగరణ, ఆదివారం ఉదయం రథోత్సవం, సోమవారం రోజున ఏకదశ రుద్రాభిషేకంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఈవో తెలిపారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం అవిష్కరణ





**జగిత్యాల అర్బన్, మార్చి 6 (ప్రజాజ్యోతి):** జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామంలోని అంబేద్కర్ కూడలిలో నవ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా: బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్నీ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజా స్వామ్య దేశం భారత దేశం అని అన్ని వర్గాల దేశ సమగ్రత కోసం రాజ్యాంగం రచించిన గొప్ప మేధావి అని అన్నారు. విద్య లేకనే వెనుక బాటుకు కారణం అని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరు నడుచుకోవాలని నాయకులు సూచించారు. ఆర్థికంగా వెనుకబాటుతో పాటు సాంఘిక వివక్షకు గురై బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దారి చూపిన మహానుభావుడు అంబెద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ స్వప్నరాజేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సురేందర్ రావు, ముత్తు, బాలే శంకర్, దూమల రాజ్ కుమార్, బండ శంకర్, కల్లెపల్లి దుర్గయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 06, ప్రజాజ్యోతి : లక్ష్మీదేవి పల్లి మండలం లోతు వాగు రైతు వేదిక వద్ద రైతు నేస్తం వర్చువల్ విధానంలో నిర్వహించిన



ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం రైతుల ముంగిట అందిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఒక రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫెరెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిట అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. పంట వేసే సమయంలో రైతులకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష పరస్పర విషయ మార్పిడికి రైతు వేదికలలో



ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థతో జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు రైతులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చించి, అవసరమైన సలహాలు అందిస్తారని, ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికలలో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశామని, దశలవారీగా ప్రతి రైతు వేదికలో ఈ వ్యవస్థ తీసుకొని వస్తామని సీఎం తెలిపారు. రైతుల పొలాలు దున్నడం నుంచి పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే వరకు ప్రతి దశలో రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు లాభసాటి ధరలు లభించేలా చూస్తుందని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, ఐకెపి సెంటర్ల ద్వారా పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ నేలలపై దాదాపు 26 రకాల పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని, వరి, పత్తి, మిర్చి వంటి పంటలకు పరిమితం కాకుండా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు వచ్చేలా అవసరమైన సహకారం అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.

రైతుల కోసం ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొని వస్తుందని, కరువు, వరద వంటి పరిస్థితులలో పంట నష్టం జరగకుండా పంటల భీమా పథకం ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకల మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు సాగు చేసే ప్రతి దశలో తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు , డిసిఎంఎస్ కే శ్రీనివాసరావు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ ఎం హనుమంతరావు, వ్యవసాయ శాఖ ఏ. ఈ. ఓ లు, ఏ. ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

## శిక్షణ కలెక్టర్ మాయాంక్ అగర్వాల్

ముదిగొండ మార్చి 06(ప్రజా జ్యోతి)

శిక్షణ కలెక్టర్ మయాంక్ అగర్వాల్ ముదిగొండ,న్యూలక్ష్మీపురం గ్రామాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈసందర్భంగా పంచాయతీల పరిధిలో మంచినీటి





సరఫరా,చేతి బోర్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.న్యూలక్ష్మీపురం, కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల ప్రక్కన ఓపెన్ వెల్,ఎస్సీ కాలనీలోని చేతిపంపులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ యస్.శ్రీధరస్వామి,ఎంపిఓ పి.సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇస్సాంపల్లి విజయరాజు, పంచాయతీ కార్యదర్శి పి.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి స్పెషల్ డ్రైవ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

పాల్వంచ, మార్చి 06, ప్రజాజ్యోతి :

పాల్వంచ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మిక తనిఖీ చేసారు. ఇప్పటి వరకు రైతుల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు బృందాలుగా



ఏర్పడి ఈనెల తొమ్మిదో తారీఖు వరకు చేపడుతున్న స్పెషల్ డ్రైవ్ లో ఆర్డీవోలు, తాసిల్దారులు, ప్రత్యేక శ్రద్ధతో తమ తమ కార్యాలయాల్లో ధరణి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పాల్వంచ మండలంలో భూమి వివరాలు, సర్వే నంబర్లు, పేర్లు, పాస్ పుస్తకాలలో తప్పులపై ఆరా తీశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని, ఒక్కటి కూడా పెండింగ్‌లో ఉ ండకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీవో మధు, తాహసిల్దార్ వివేక్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీ: యువకుడు మృతి

ముదిగొండ మార్చి 06(ప్రజా జ్యోతి)

యడవల్లిలక్ష్మీపురం (పాతలక్ష్మీపురం) నుండి ముదిగొండ వైపు వస్తున్న టిప్పర్ ను కూసుమంచికు చెందిన పెంద్ర రాము(30) అనే యువకుడు ముదిగొండ నుండి కూసుమంచి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా టిప్పర్ ఢీకొట్టడంతో బైక్



నుండి రోడ్డుపై కింద పడి పడటంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రముఖులకు వివాహా ఆహ్వాన పత్రికను అందజేసిన ఎంపీ నామ

ఖమ్మం, మార్చి 06 , ప్రజాజ్యోతి

ఈ నెల 15వ తేదీన జరిగే తన రెండో కుమారుడు భవ్య తేజ - శేష మన్షో జ్యోతి ల వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ లో మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రువర్యులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు లను వారి వారి స్వగృహాల్లో వ్యక్తిగతంగా కలిసి వివాహా మహోత్సవ పత్రికను అందజేసి, ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా వచ్చి కొత్త జంటను దీవించాలని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా వారిని కోరారు. నామ వెంట వారిద్దరి కుమారులు నామ పృధ్వీ తేజ, నామ భవ్య తేజ ఉన్నారు.



# పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ భరోసా..

## 135 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కునంనేని

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 06, ప్రజాజ్యోతి:

పేదింటి ఆడపచులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం భరోసా అని, ఈ పథకానికి మరిన్ని మెరుగులు దిద్ది అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో ఎంపికైన 135 లబ్ధిదారులకు రూ.1.35కోట్ల విలువగల చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒకింత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి అర్హులైన వారికి కూడా తులం బంగారం అందించేవిదంగా చెర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు దరఖాస్తుల లోటుపాట్లు సరిచేసి అందరికి పథకం అమలయ్యే విదంగా చొరవ తీసుకోవాలని సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 62మంది లబ్ధిదారులకు, కొత్తగూడెం మండలంలో 41 మందికి, చుంచుపల్లి మండలంలో 32 మందికి పథకం మంజూరైనట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసికోవాలని కోరారు, చెక్కులు అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపిలు బాదావత్



శాంతి, భూక్యా సోనా, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కే సాబీర్ పాషా, సిబ్బంది, మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 400 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ఖమ్మం క్రైమ్, మార్చ్ 06, ప్రజాజ్యోతి

ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వైరా ఏసీపీ రహెమాన్ అన్నారు.

బోనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని రవినూతల వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న 400 బస్తాల రేషన్ బియ్యాన్ని బోనకల్లు ఎస్సై మధుబాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బోనకల్లు పోలీస్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా జగ్గయ్యపేట నుంచి రాజమండ్రికి వెళ్తున్న లారీని తనిఖీ చేశారు. %ూ్రా16్%6599 నెంబర్ గల లారీలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 400 బస్తాలు /ఇరువై టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి



సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగా షేక్ మస్తాన్ 30 సం, డ్రైవర్ జగ్గయ్యపేట. - షేక్ ఇనౌతుల్లా 40 సం, యజమాని %తీ/శీ% జగ్గయ్యపేట. ఆర్గనైజర్ ఆత్మకూరి జగదీష్ %తీ/శీ% ఖమ్మం. పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

# ప్రజల అవసరాలు అనుగుణంగా అభివృద్ధి పనులు... ఏజెన్సీ గ్రామాల రహదారులకు ప్రాధాన్యతనిస్తున్నా

## అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపిస్తే సహించేదిలేదు .. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 06, ప్రజాజ్యోతి !:

ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా పల్లెల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపడుతున్నామని,



త్వరలోనే రహదారుల సమస్యలేని నియోజకవర్గంగా కొత్తగూడెం రూపుదిద్దుకుంటుందని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. వివిధ పథకాల క్రింద లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ప్రశాంతినగర్, లోతువాగు, అనిశెట్టిపల్లి గ్రామాలకు మంజూరైన రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో వుండే తనకు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ప్రజల నుంచి విజ్ఞప్తులు రాకపోయినప్పటికీ సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు చెప్పారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణమే కాకుండా వచ్చే వేసవిని ఎదుర్కొనేందుకు కావాల్సిన తాగునీటి పథకాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖల మంత్రులకు, అధికారయంత్రంగానికి అందించామని. ఈ నీటి పథకాలకు త్వరలో రూ.కోటిలు మంజూరు లభించనుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాపితంగా జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నాణ్యతలో తేడావస్తే సహించేదిలేదని హెచ్చరించారు. పనులను పర్యవేక్షించాల్సిన భాద్యత కేవలం అధికారులదే కాదని ప్రజలు సైతం నాణ్యతపై ద్రుష్టి సారించి అనుమానం వస్తే అధికారుల దృష్టికి తేవాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో ఎండిఓ చలపతిరావు, పంచాయతిరాజ్ ఏ ఈ శివలాల్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ ప్రసాదరావు, మిషన్ భగీరథ ఏఈ వెంకటస్వామి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి ఎంపిపి భూక్య సోనా, ఎంపీటీసీ నునావత్ గోవింద్, పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులు.

ఖమ్మం మార్చి06 ప్రజా జ్యోతి.

బుధవారం హైద్రాబాదు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఒక రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫెరెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిట అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావులు రైతు నేస్తం కార్యక్రమం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. పంట వేసే సమయంలో రైతులకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష పరస్పర విషయ మార్పిడికి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థతో జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు రైతులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చించి, అవసరమైన సలహాలు అందిస్తారని, ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికలలో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశామని, దశలవారీగా ప్రతి రైతు వేదికలో ఈ వ్యవస్థ తీసుకొని వస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతుల పొలాలు దున్నడం నుంచి పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే వరకు ప్రతి దశలో రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు లాభసాటి ధరలు లభించేలా చూస్తుందని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, ఐకెపి సెంటర్ల ద్వారా పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ నేలలపై దాదాపు 26 రకాల పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని, వరి, పత్తి, మిర్చి వంటి పంటలకు పరిమితం కాకుండా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు వచ్చేలా అవసరమైన



సహకారం అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొని వస్తుందని, కరువు, వరద వంటి పరిస్థితులలో పంట నష్టం జరగకుండా పంటల భీమా పథకం ఉ పయోగపడుతుందని అన్నారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రఘునాధపాలెం మండలం వి.వి.పాలెం రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం రైతుల ముంగిటకు అందిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. రైతులు సాగు చేసే ప్రతి దశలో ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, డి.సి.ఓ. వి. మురళీధర్ రావు, డి.పి.ఓ. హరికిషన్, ఎ.డి. ఫిషరీస్ ఆంజనేయ శర్మ, ఎల్.డి.ఎం. శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ లు, ఏ.ఓ.లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారాలు,సరికొత్త వ్యూహాలపై సర్కారు దృష్టి

**రైతు వేదికల ద్వారా నేరుగా రైతులకు ఆన్లైన్ శిక్షణ**

**రైతునేస్తం పేరుతో వీడియో కాన్ఫరెన్స్**

బోనకల్, మార్చి 06, ప్రజా జ్యోతి:

మండల పరిధిలోని బోనకల్ రైతు వేదిక నందు దృశ్యశ్రవణ (వీడియో కాన్ఫరెన్సింగ్) సేవలను రైతునేస్తం పేరుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి






ఎనుముల రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి బుధవారం సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలు ఉండగా. వీటిలో 'రియల్ టైమ్ సొల్యూషన్ ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫాం' ప్రాజెక్టు కింద ప్రయోగాత్మకంగా మొదటి విడత 110 కేంద్రాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ దీనికి పరికరాలు సమకూర్చింది. టీఫైబర్, బీఎస్ఎన్ఎల్‌లు కనెక్టివిటీ కేబుల్ నెట్‌వర్క్‌ను సమకూర్చాయి. వచ్చే ఉగాది నాటికి మిగిలిన అన్ని రైతువేదికల్లో ఈ వ్యవస్థను అనుసంధానం చేయాలని నిర్ణయించారు.శాస్త్రవేత్తలు, అధికారులు,రైతుల మధ్య ప్రత్యక్ష, పరస్పర విషయ మార్పిడికి జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా రైతువేదికలకు లింక్ చేస్తారని తెలిపారు.

శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చిస్తారని చెప్పారు. డిజిటల్ సేవలలో భాగంగా శాస్త్రవేత్తలు, నిపుణులు ఎల్లపుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. రైతు వేదికల్లో ప్రతి మంగళవారం,శుక్రవారం రైతులకు నేరుగా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి సి. హెచ్.వెంగమాంబ,ఏడీఏ మధిర కొంగర వెంకటేశ్వరరావు,మండల వ్యవసాయ అధికారులు సర్వసుద్ధి సరిత, డీఎస్ కే శ్రీనివాసరావు,కొండూరి విజయభాస్కర్ రెడ్డి (ఎర్రుపాలెం),పల్లెల నాగయ్య(చింతకాని), అనిల్ కుమార్(సాంకేతిక), వ్యవసాయ విస్తరణ అధికారులు, వైస్ ఎమ్ పీపీ గుగులోత్ రమేష్ వివిధ గ్రామాల రైతులు హాజరయ్యారు.

## ఆళ్లగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఢీకొట్టింది. కారులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఓ ఫ్యామిలీ తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరించింది. ఆళ్లగడ్డ మండలానికి చేరుకునే సరికి మరి డ్రైవర్‌ను నిద్ర మత్తు ఆవహించిందో లేదంటే అతి వేగం కారణంగానో ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఇక మృతులంతా హైదరాబాద్‌లోని ఆల్వాల్‌లోని వెస్ట్ వెంకటాపురానికి చెందిన రవికుమార్, లక్ష్మి, సాయికిరణ్, ఉదయ్ కిరణ్, కావ్య శ్రీగా గుర్తించారు. వీరిలో బాలకిరణ్, కావ్యలకు ఫిబ్రవరి 29న తెనాలిలోపెళ్ళైంది. ఈ నెల 3న షామీర్‌పేటలో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. లక్ష్మి, రవికుమార్ వచ్చేసి.. బాలకిరణ్ తల్లిదండ్రులు. రిసెప్షన్ వేడుకలు ముగిసిన వెంటనే స్విఫ్ట్ కారులో తిరుమల దైవదర్శనానికి వెళ్లినట్టుగా తెలుస్తోంది. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు



గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. వీరంతా తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి నిద్రమత్తు కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిస్తున్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులతో పాటు మరో ముగ్గురు చెందారు. సికింద్రాబాద్లోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతానికి చెందిన మంత్రి రవీందర్ తన కుటుంబంతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. కారులో రవీందర్ తోపాటు అతడి భార్య లక్ష్మి, కుమారుడు బాల కిరణ్, కోడలు కావ్య, మరో కుమారుడు ఉదయ్ కిరణ్ ఉన్నారు. వీరిలోనే ఒకరు కార్ డ్రైవ్ చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. తెల్లవారుజాము కావడంతో నిద్ర మత్తులోకి జారుకోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. గత నెల 29న బాలకిరణకు కావ్య తో గుంటూరు జిల్లా తెనాలిలో వివాహం జరిపించారు. ఈ నెల మూడో తేదీన శామీర్పేటలో ఘనంగా రిసెప్షన్ కూడా పూర్తి చేశారు. నాలుగో తేదీన నూతన దంపతులతో కలిసి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వెళ్లారు. తిరిగి ప్రయాణం అవుతున్న క్రమంలోనే ఈ ప్రమాదం సంభవించింది. కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదంలో మృతి చెందడంతో వీరు వివరాలను తెలుసుకోవడానికి పోలీసులకు కొంత సమయం పట్టింది. వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు, ఐడి కార్డు వివరాలను బట్టి వీరిని పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నిండు నూరేళ్లు కలిసి మెలగాల్సిన నూతన జంట.. పెళ్లి జరిగిన పది రోజులు కూడా కలిసి జీవించలేకపోయారంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైతు నేస్తం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం

### వీడియో కాన్ఫరెన్స్ ను తిలకించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

పెన్ పహాడ్ మండలం మార్చి 06(ప్రజాజ్యోతి): ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు "రైతు నేస్తం" పేరున వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని



అందించే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే వీడియో కాన్ఫరెన్స్ పద్ధతిని రైతు నేస్తం కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాస్త్రవేత్తలతో రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా ముఖాముఖి మాట్లాడి సూచనలు, సలహాలు తీసుకోవచ్చని, దుక్కి దున్నింది మొదలు పంట ఇంటికి వచ్చేవరకు రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుతాయని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు రావాలన్నది తమ ఉద్దేశం అని,అందుకే రాష్ట్రంలోని అన్ని రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా ప్రయోగాత్మకంగా 110 రైతు వేదికలలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. అలాగే పంటల బీమాపథకం కింద రైతుకు ఏ కష్టం వచ్చినా



నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు ఉన్నాయని,నీటి సమస్య తీవ్రంగా ఉందని, తాగునీటి సైతం కొన్నిచోట్ల ఇబ్బందులు ఉన్నాయని, వీటన్ని దృష్టిలో ఉంచుకొని రైతులతో కలిసి కరువును కలిసికట్టుగా ఎదుర్కొందామని అయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.రఘునందన్ రావ్ తదితరులు ఆన్లైన్ ద్వారా మాట్లాడారు పెన్ పహాడ్ రైతు వేదిక లో బాలకృష్ణ మాట్లాడుతూ తాను ఐదు ఎకరాలలో ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్నానని, అంతకుముందు రసాయనిక ఏరువులతో పంటలు పండించడం వల్ల ఎన్నో నష్టాలు చూశానని, 2019 తర్వాత తాను ప్రకృతి సేద్యం ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలతో పంటలు పండిస్తున్నానని తెలిపారు. తానే స్వయంగా కషాయము, పురుగుమందులు తయారు చేసుకుంటున్నానని, మిరప పండించి కారంపోడి తయారుచేసి నల్గొండలోని ఉద్యోగులకు, అలాగే ఆస్ట్రేలియా, యూఎస్ఏ వంటి దేశాలకు సైతం పంపిస్తున్నానని, తాను ఎకరాకు 6 లక్షల రూపాయల లాభం సంపాదిస్తున్నట్లు తెలిపారు . వ్యవసాయంలో నూతన విధానాలు, సాంకేతికతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం పేరు మీద వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ఏర్పాటు చేయడం రైతులకు ఎంతో లాబదాయకమని ముఖ్యంగా చీడ, పీడలను లను నివారించి మంచి లాభాలు పొందేందుకు సేంద్రియ వ్యవసాయం చేసేందుకు ఇది ఒక చక్కటి అవకాశం అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాలకృష్ణను అభినందించారు.వివిధ జిల్లాల నుండి పలువురు రైతులు వారి అనుభవాలను ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచుకున్నారు. కాగ పెన్ పహాడ్ రైతు వేదిక నుండి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, డిప్యూటీ సీఈవో శిరీష, వెటర్నరీ ఏడి జానయ్య, ఏడిఏ టెక్నీషియన్ వేణుగోపాల్, మండల స్పెషల్ ఆఫీసర్ రాములు, తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎస్సై పెరిక రవీందర్, అర్టికల్చర్ ఆఫీసర్ జగన్, ఎంపీ ఓ నరేష్, ఏవోలు కృష్ణ సందీప్, దినకర్ ,దివ్య, ఏ ఈ ఓ లు సంధ్య, మనోజ్, గోపి, రేణుక, సుష్మ, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రైతు సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు సాధికారత కల్పించారు

### రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్

శేరిలింగంపల్లి,మార్చి06 (ప్రజాజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారని,అయితే, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడగకుండానే మహిళలకు సాధికారత



కల్పించారని రైల్వే,జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ తెలిపారు.కొండాపూర్ మసీదు బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల 'శక్తి వందన్' సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొత్త పార్లమెంట్ హౌస్‌లో నారీ శక్తి వందన్ అధినియం లేదా మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారన్నారు. అత్యంత ముఖ్యమైన,శక్తివంతమైన మంత్రిత్వ శాఖలను మహిళలు కలిగి ఉన్నారన్నారు.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆయన మంత్రి వర్గంలో ఉన్నారన్నారు. ఆమె గతంలో రక్షణ మంత్రిగా కూడా పని చేశారన్నారు.మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ స్మృతి ఇరానీ నిర్వహిస్తున్నారని చెప్పారు. పదకొండు మంది మహిళా మంత్రులు ఉన్నారని తెలిపారు.ఏ ప్రభుత్వం దగ్గర అయినా,ఏ ప్రధానమంత్రి దగ్గర అయినా ఇంత పెద్ద ఎత్తున మహిళా మంత్రుల బృందం లేదన్నారు. రాబోయే 25 ఏళ్లలో నాలుగు జనాభా ప్రవాహాలను అభివృద్ధి చేయాలని ప్రధాన మంత్రి తీర్మానం చేశారన్నారు. దీనిని కర్తవ్య కాలం అని పిలుస్తారన్నారు. జనాభాలో 50 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు.ప్రపంచంలోని 65 శాతం యువ జనాభాతో భారతదేశాన్ని యువ దేశంగా మార్చారన్నారు.కిసాన్ సమ్మాన్ నిధి కింద 21 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో ఆరు వేలు చొప్పున జమ చేశారన్నారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపలేదన్నారు.ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి పనులకు సమాన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రంగా ఉన్నప్పటికీ, టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటును ప్రకటించిన ఏడు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటన్నారు. అనేక కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా దేశ అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు కలవన్నారు. మోడీ దార్శనికతలో మహిళలకు నాయకత్వం వహించే శక్తిని ఇవ్వడం అన్నారు. మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని ఆయన ఆకాంక్షిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారత్‌ను నెంబర్ వన్ దేశంగా మార్చాలని ప్రధాని మోదీ సంకల్పించారన్నారు.మహిళల ప్రమేయం, సాధికారత లేకుండా భారతదేశం పురోగమించదని ఆయన బలంగా విశ్వసిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి,ప్రధాన కార్యదర్శి సమతా,రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు,డివిజన్ అధ్యక్షులు భీముని విజయలక్ష్మి,మహిళా మోర్చా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మేడిగడ్డ సందర్శనకు ఎన్డీఎస్ఏ కమిటీ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం వద్ద ఉన్న అన్ని డాక్యుమెంట్స్ కమిటీకి ఇవ్వాలని కోరారు. ఎవరైనా కమిటీ కి సహకారం ఇవ్వకపోతే, డాక్యుమెంట్స్ దాచితే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బ్యారేజి డ్యామేజ్‌కి కమిటీ రీజన్స్ చెప్పాలన్నారు.



సమస్యకు కారణం ఎవరు అనేది అడిగామని.. వర్షాలు రాకముందే ఎలాంటి స్టెప్స్ తీసుకోవాలో చెప్పాలన్నారు. టెస్టుల కోసం ప్రపంచంలో అత్యాధునిక టెక్నాలజీ వాడాలని కమిటీకి సుచించామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. రిపేర్ చేసిన తరవాత మేడిగడ్డ మళ్ళీ అందుబాటులోకి వస్తే రాష్ట్రాని మంచిదన్నారు. వర్షాకాలంకు ముందే అందుబాటులోకి ఇంకా మంచిదని చెప్పారు. నాగేందర్ ఆధ్వర్యంలో అయ్యర్ కమిటీ పర్యటిస్తుందన్నారు. ప్రాథమిక రిపోర్ట్ రాగానే తప్పులు ఉంటే నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకుంటామని చెప్పారు ఉత్తమ్. ఎల్ అండ్ టీ రాష్ట్రంలో అనేక వ్యాపారాలు చేస్తోంది. తాము చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నాం. నిర్మాణ సంస్థకు భాధ్యత ఉండాలి . జుడిష్యల్ ఎంక్వైరీపై త్వరలోనే ముందడుగు ఉంటుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## తొలిదశలో స్థలం ఉన్నవారికే ఆర్థికసాయం

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించనున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు. బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

## నదీగర్భ మెట్రోకు ప్రధాని మోడీ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

భాగంగా 520 మీటర్ల పొడవు గల అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలో ఈ దూరాన్ని మెట్రో రైలు 45 సెకన్లలో పూర్తి చేస్తుంది. ఈ సొరంగాన్ని నదీ గర్భానికి 16 మీటర్ల లోతులో, భూమి లోపలికి 32 మీటర్ల లోతులో నిర్మించారు. ఈ సొరంగం అంతర్గత



వ్యాసం 5.5 మీటర్లుగా.. బాహ్య వ్యాసం 6.1 మీటర్లుగా ఉంది. హౌడా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లడానికి 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది. అండర్ వాటర్ మెట్రో రైలు నడిచే మార్గంలో మొత్తం ఆరు స్టేషన్లు ఉండగా.. అందులో మూడు భూగర్భంలోనే ఉన్నాయి. అండర్ వాటర్ మెట్రో రైలు ప్రయాణం కోల్‌కతా వాసులకు కొత్త అనుభూతిని కలిగించనుంది. కోల్‌కతాలోని మరిన్ని మెట్రో మార్గాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. హౌరా మైదాన్-ఎస్ప్లనేడ్ మెట్రో మార్గం, కవి సుభాష్-హేమంత ముఖోపాధ్యాయ మెట్రో మార్గం, తరటాలా-మజెర్హాట్ మెట్రో మార్గం, రూబీ హాల్ క్లినిక్- రాంవాడి మెట్రో మార్గం వంటి తదితర మెట్రో లైన్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు. మెట్రోలో ప్రయాణిస్తూ మరో మెట్రోలోని ప్రయాణికులకు అభివాదం చేశారు ప్రధాని మోదీ. మోదీతో పాటు పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్, ప్రతిపక్ష నేత సువేందు అధికారి, పలువురు మెట్రో అధికారులు రైల్‌లో ఉన్నారు. మార్చి 7 నుంచి ఈ సర్వీస్‌లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కోల్‌కత్తాలో ఓ కీలక ప్రాజెక్ట్‌ని గతేడాదే ప్రారంభించారు ప్రధాని మోదీ. గతేడాది ఏప్రిల్‌లో అండర్ వాటర్ టన్నెల్‌లో ట్రైన్ సర్వీస్‌లను ప్రారంభించారు. ఇది కూడా భారత్‌లో తొలిసారి. ఇవి ప్రధాని మోదీ కోల్‌కత్తా ప్రజలకు ఇచ్చిన కానుకలు అంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి కలగా ఉండిపోయిన ఈ ప్రాజెక్ట్‌ని సాకారం చేసుకున్నామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ రూ.15,400 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేశారు. గత ఐదు రోజుల్లో రెండోసారి ప్రధాని మోదీ కోల్ కతా వచ్చారు. రూ.15,400 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ఉత్తర 24 పరగణ జిల్లాలో గల బరాసత్ వద్ద బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. బరాసత్, సందేశ్ ఖాళి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఉంటుంది. టీఎంసీ నేత షేక్ షాజహాన్ ఇష్యూకి సంబంధించి బెంగాల్‌లో రగడ నెలకొంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ బరాసత్‌లో ప్రసంగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఎల్ఆర్ఎస్‌పై బిఆర్ఎస్ ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

నగర నేతలు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేసే వరకు వదిలి పెట్టేదిలేదన్నారు. 25 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం మోపేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. పేదలపై రూ.20 వేల కోట్లు ఆర్థిక భారం పడుతుందన్నారు. పేదలను దోచుకునేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ రద్దు చేసే వరకు ఎల్ఆర్ఎస్ పథకాన్ని ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశం మేరకు ప్రతి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏం మాట్లాడింది.. ఇప్పుడ ఏం మాట్లాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే



కాంగ్రెస్2ను వదిలి పెట్టే ప్రసక్తే లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. మరోవైపు ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా జీహెచ్ఎంసీ ముందు సిటీ ఎమ్మెల్యేల ఆందోళనకు దిగారు. ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. ప్లకార్డులు పట్టుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. దీంతో భారీగా పోలీసుల మోహరించారు. ఇకపోతే జిల్లాల్లో ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు ఆందోళనలో పాల్గొన్నారు. సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీతక్క ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టొద్దని కోర్టులో కేసు వేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజల రక్తాన్ని పిలుస్తున్నారని మండిపడ్డారు. ప్రజల తరఫున తాము ఉండి పోరాటం చేస్తామని.. ఎవరు ఒక రూపాయి కూడా కట్టకూడదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

మొదటిపేజీ తరువాయి..

కోనేరు కోనప్ప పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. గత ఎన్నికల్లో కోనప్పపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. తన ఓటమికి ప్రవీణ్



కుమార్ కూడా కారణమనే భావన కోనప్పలో ఉంది. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ తనతో కనీసం మాట మాత్రమైనా చెప్పకుండా పొత్తు నిర్ణయం తీసుకున్నారని అసంతృప్తితో ఉన్నారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కోనేరు కోనప్ప భేటీ అయ్యారు . మంగళవారం నాడు తన అనుచరులతో రహస్య సమావేశం నిర్వహించిన కోనేరు కోనప్ప.. ఇప్పుడు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. నేడోరేపో పార్టీకి రాజీనామా చేయాలని భావిస్తున్నారు. అనంతరం ఈ నెల 12వ తేదీన గానీ.. 15వ తేదీన గానీ కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారని సమాచారం. కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీని వీడటానికి ప్రధాన కారణం బీఎస్పీతో పొత్తు పెట్టుకోవడమే అని ఆయన అనుచరులు చెబుతున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలు ఇతర పార్టీల్లో చేరుతుండగా.. మరికొందరు ఎమ్మెల్యేలు సైతం బీజేపీ, కాంగ్రెస్‌తో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో నేతలు ఇప్పటికే జెండా మార్చేశారు. ఇప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు పక్క చూపులు చూస్తున్నారు. మరి పార్లమెంట్ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967